Reg. No. 1118. విడిపత్రిక అణ్ణన్నర.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

VOL 30. ANDHRA PATRIKA, MADRAS. FRIDAY, 28-1-1944 No. 252

బ్రిటన్ - అమెరికాలమధ్య భారతదేశ పంపకం

అమెరికా పారిశ్రామికుల ఆలోచనలు

తమ కభ్యంతరంలేదని ఆంగ్లపారిశ్రామికునిప్రకటన

లండను, జనవరి 27:

భారతదేశములో అనేక సంవత్సరములు వర్తకమునేసి అనుభవము పొందిన ఒక ఆంగ్లేయుడు వ్రాసినలేఖను 'గ్రేట్ బ్రిటను అండ్ ది ఈస్టు' అను పత్రిక ఉల్లేఖించునున్నది. ఆ లేఖలో యిట్లు కలదు:-"ఈదేశపు మార్కెట్లలో వర్తకము చేపాందించుకొనుట కెట్టి గొప్ప అవకాశములు కలవో అమెరికనుపారిశ్రామికులు గ్రహించి, పరిస్థితులు చక్కబడగానే,రవాణాకు తగినన్ని నావలు లభింపగానే తమ వర్తకమును బాగుగా పెంపొందించుకొన సంకల్పించుచున్నారు. అమెరికానుండి ప్రత్యేకముగా పంపబడినవారు యిందుకై మంచిప్లానులు వేయుచున్నారు. ఇప్పుడు వీరు దేశములో పర్యటనము గావించి విచారణ చేయుచున్నారు. వీరి విచారణ 5,6 మాసములలో పూర్తియగును."

ఈ లేఖను పురస్కరించుకొని పత్రిక యిట్లు వ్రాయుచున్నది:—

అమెరికావారు చేయుచున్న ఈ ప్రయత్నము విషయమై మా విలేఖరి యెట్టి ఫిర్యాదును చేయుటలేదు. అందరును సమానపరతులపై భారతదేశపు మార్కెటులో వ్యాపారముచేసికొను నవకాశము కలదు. ఐనను, బ్రిటిష్ పారిశ్రామికులుగూడ చురుకుగా ప్లానులను తయారుచేసి, స్థితిగతులు చక్కబడగానే పని ప్రారంభించుటెంత అవసరమో ఏదో ఒక సంస్థ బ్రిటిషు పారిశ్రామికులకు తెలుపవలెనని విలేఖరి సూచించుచున్నాడు.

స్పెయిన్ హక్కులను ప్రపంచం మన్నించాలి

విదేశాంగమంత్రి జోర్డానా ప్రకటన

మాడ్రిడ్, జనవరి 27:

స్పెయిన్ వైఖరిని నూతనంగా స్పష్టీకరించవలసిన అవసరంలేదని నేడు విదేశాంగ మంత్రి జోర్డానా 'అర్రిబా' పత్రికా విలేఖరికి తెలియచేసినాడు.

'స్పెయిన్ వైఖరి తాటస్థ్యం. అది తేటతెల్లం. అంతర్జాతీయ న్యాయశాస్త్రానికి అక్షరాలా స్పెయిన్ బద్ధురాలై వర్తించింది. స్పెయిన్ న్యాయంగా దాపరికంలేకుండా నటించినదని లోకంకూడా గుర్తెరుగవలెను.' అని జోర్డానా అదే ప్రకటనలో అన్నాడు.

తాటస్థ్యాన్ని తు, చ, తప్పక తానవలంబించిండి గనక, తన హక్కులను సైతం ప్రపంచం మన్నించవలెనని స్పెయిన్ కోరుతున్నదట.

విధ్వంసకచర్యలు జరిపేవారు స్పెయినుకు శత్రువులుగా పరిగణింపబడుదురట. దేశీయవ్యాపారానికే గాక, ఇతరదేశములతో మైత్రికి కూడా ఈ చర్యలవల్ల భంగం కలుగనచ్చును గనుక, ప్రభుత్వం అట్టిచర్యలను ఎంతమాత్రం సహించదట.

అందుచేత స్పెయిను ఆంతరంగిక శాంతిని భంగపరచే, లేక ఇతరత్రా దాని విదేశాంగ నీతికి అడ్డువచ్చే విధేయులను అతి కఠినంగా ప్రభుత్వం శిక్షింపదలచుకున్నదని జోర్డానా ఖండితంగా చెప్పాడు.

లైబీరియా యుద్ధప్రకటన

లండన్, జనవరి 27:—

లైబీరియా ప్రభుత్వం అక్షరాజ్యాలపై జనవరి 26 వ తేదీన యుద్ధం ప్రకటించిందని అధికారికత్యా వెల్లడిచేశారు.

లైబీరియా పశ్చిమాఫ్రికాలోని నీగ్రో ప్రజాస్వామిక రాజ్యం. డాకర్ లేపుకు నైరృతిదిక్కున 750 మైళ్ల దూరాన దాని వునికి.

కాసాబ్లాంకా సమావేశానంతరం ప్రెసిడెంట్ రూజ్‌వెల్ట్ అమెరికాకు తిరిగి వెళ్ళుతూ లైబీరియాలో దిగి లైబీరియా అధ్యక్షునితో సంప్రదించి వెళ్ళెను.

లైబీరియాలో రబ్బర్‌తోటలు విస్తారంగావున్నవి. జనాభా బాబాపు 20 లక్షలు.

అ॥ భా॥ ముస్లింలీగు పార్లమెంటరీ బోర్డు

న్యూఢిల్లీ, జనవరి 27:

అఖిలభారత ముస్లింలీగు పార్లమెంటరీ బోర్డు ప్రథమ సమావేశం యీ దినం యిక్కడ జరిగెను. సంఘ కార్యవ్యవహారాలు గూర్చి తూర్పుబెంగాలు నుండి స్టేటుకౌన్సిలుకు ఒక లీగు అభ్యర్థిని నిలిపే విషయముగూర్చి చర్చజరిగెను.

సామ్రాజ్యదేశముల సమాలోచనలు

కామన్సులో అట్లీ ప్రకటన

వెస్టుమినిస్టరు, జనవరి 27:—

భారతప్రభుత్వంతో సహా కామనువెల్తు నందలి అన్ని దేశముల ప్రభుత్వములు అందరికి సంబంధించిన విషయములనుగూర్చి (యుద్ధానంతర వాణిజ్యంగూడ యిందులో చేరియున్నది.) నిరంతరంగా సమాలోచనలు జరుపుచుండెనని నేడు కామన్సుసభలో డిప్యుటీప్రధాని అట్లీగారు ప్రకటించిరి.

ఇందువిషయమై సభలో చర్చజరుగుట కనుమతింపవలసినదని చాలమంది సభ్యులు కోరగా ప్రస్తుత సమయమున అట్టిచర్చవల్ల ప్రయోజనములేదని ప్రభుత్వాభిప్రాయమైనట్లు అట్లీగారు చెప్పిరి.

అట్లాంటిక్ ప్రణాళికకు ప్రమాదము

భారతదేశస్వాతంత్ర్యనిరాకరణ పరిణామం

యుద్ధానంతరం అభ్యుదయమంత్రివర్గా లేర్పడితేనే ఇండియాకు మోక్షం

అమెరికాసభలో భారతప్రముఖుల ప్రసంగాలు

న్యూయార్కు, జనవరి 27:—

"యుద్ధానంతరం బ్రిటన్, రష్యా, చైనా, అమెరికాదేశాలలో విశాలదృక్పథం గల రాజకీయజ్ఞులు అధికారంలోకి వస్తే భారతీయుల స్వాతంత్ర్య సంపాదనను ఎవ్వరూ నిరోధించలేరు. అలాగాక ప్రతిఘాత శక్తులు ప్రభుత్వవర్గాల్లో చేరి ఆయాదేశాలలో అధికారం చెలాయించటమే జరిగితే ఇండియాకు మోక్షం లేదు. చాలాకాలంవరకూ భారతస్వాతంత్ర్యాశయాలకు నీళ్లు వదలవలసిందే" అని అమెరికాలోని ఇండియా లీగ్ అధ్యక్షులు జె. జె. సింగ్‌గారు మొన్న బుధవారం న్యూయార్కులో జరిగిన భారత స్వాతంత్ర్య దినోత్సవసభలో ప్రకటించినారు.

అమెరికాలోని బ్రిటిష్ రాయబారి హాలిఫాక్స్‌గారు ఇటీవల టొరాంటోలో గావించిన ప్రసంగాన్ని విమర్శిస్తూ సింగ్‌గారు ఇలా చెప్పారు. "భారతదేశం బ్రిటిష్ కామన్‌వెల్తుకు చెందిన దేశంకాదనీ, బ్రిటిష్ సామ్రాజ్యంలో ఒక భాగం అనీ చెప్పడానికి హాలిఫాక్సుగారు చాలా తాపత్రయపడినారు."

అదే సభలో జామ్‌నగర్‌కు చెందిన మత్వార్ జోషీగారు "భారత దేశానికి స్వాతంత్ర్యాన్ని, బ్రిటన్ ప్రసాదింపలేకపోవడం అట్లాంటిక్ ప్రణాళిక సూత్రాలకూ, భావి ప్రపంచశాంతికీ ముప్పు తెచ్చిపెట్టినట్లవుతుంది" అన్నారు.

"భారతదేశం స్వాతంత్ర్యాన్ని సంపాదించుకొనడానికి ఇవ్వడు మిత్రరాజ్యాలు తోడ్పడకపోతే, తరువాత భారతదేశమే సంపాదించుకోటాన్ని వీరు చూస్తూవుండాల్సి వస్తుంది. ఇప్పటికే చాలా ఆలస్యం అయింది; వెంటనే భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని ఇచ్చివేయాలి." అని హెచ్చరిస్తూ జోషీగారు ముగించారు.

వెస్టుమినిస్టరు, జనవరి 27:—

'ఆకలిబాధవల్లను, అన్నము లేకపోవుటవల్ల కలిగిన రోగములవల్లను భారతదేశములో చనిపోయినవారి సంఖ్య నమ్మకముగా తెలియదు. దర్గర అంచనాలకు గాను పృచ్ఛకుడు జనవరి 20 తేదీన నే నిచ్చిన సమాధానమును చూచుకొనవలెను.' అని ఒక ప్రశ్నకు ప్రత్యుత్తరమొసంగుచు నేడు ఎమెరీగారు కామన్సుసభలో చెప్పిరి.

'ఈ మరణసంఖ్యల నెప్పుడు తెలిపెదరు? ఈ ఘోరక్షామము విషయమై బ్రిటిషు ప్రజలకు అపరిమితమైన శ్రద్ధకలదు' అని లేబర్‌పార్టీ సభ్యుడు స్టీఫెన్ డేవిస్‌గారడిగిరి.

ఎమెరీ: మొదట ఈ లెక్కలను తయారుచేసి కేంద్ర ప్రభుత్వమునకు పంపవలసినవారు రాష్ట్రీయప్రభుత్వములవారు. ఇందుకై వారి యేర్పాట్లు అంత సమర్థమైనవిగా నున్నట్లు తోచదు. తరువాత కేంద్ర ప్రభుత్వమువారు వానిని నాకు పంపవలసియున్నది. వీలైనంత త్వరలో నమ్మకమైన లెక్కలు అందునని ఆశించుచున్నాను.

ధాన్యం అమ్మకము

'ధాన్యము మిగులుగానున్న ప్రాంతములలో నిర్బంధింపబడిన ధరలకు అమ్ముటగాని, కొనుటగాని పనికిరాదని ఉత్తరహిందూస్థాన వర్తకులకు సలహానిచ్చు తంతివార్తలు 2 వేలు కలకత్తా పోస్టాఫీసుద్వారా వెళ్లినట్లు తెలిసినది. ఇందువిషయమై నేను సంగతులు కనుగొనెదను. ముందు యిట్టి విషయములలో యెట్టిచర్య గైకొనదగునోగూడ విచారించెదను.' అని ఎమెరీగారు మరియొక ప్రశ్నకు సమాధాన మొసంగుచు చెప్పిరి.

15,763 కాంగ్రెస్ ఖైదీలు

సారెన్సన్ (లేబర్): భారత దేశమునందలి రాజకీయ డిటెన్యూలు, ఖైదీలందరు భారతదేశంలోనే బంధింపబడియున్నారా? ఇప్పుడు వీరిసంఖ్య యెంత? కాంగ్రెస్ నాయకులు ఒకరినొకరు కలిసికొనుటకు అవకాశము కలదా? ఖైదీల మతమునకు సంబంధించిన రికార్డుల నుంచుచున్నారా?

ఎమెరీ: ప్రశ్నయందలి మొదటి భాగమునకు ఆఖరుభాగమునకు సమాధానము 'ఔను' అని.

కాంగ్రెస్ ఉద్యమ సందర్భమున గత నవంబరు 1 తేదీన 15,763 స్త్రీరు చెరసాలలకు వనుభవించుచుండిరి. 7267 మంది డిటెన్షనులో నుండిరి. ఒక్క చోటనే నిర్బంధింపబడిన కాంగ్రెస్‌వాదులు ఒండొరులను కలిసికొనుట కనుమతింపబడుచున్నది. ఏ మతమువా రెంద రున్నారో తెలుపవలసినదని ఒత్తిడిచేయగా ఈ లెక్కలను రాష్ట్రీయప్రభుత్వములవారుగైకొనిరనియు, కేంద్రప్రభుత్వమువా రట్టి లెక్కలను తెలుపలేదనియు, ఈ లెక్కలను గైకొనవలెనని వారిని యిబ్బంది పెట్టుటకు ప్రత్యేక కారణము కనబడదనియు ఎమెరీగారు చెప్పిరి.

భారతదేశములో నిరుద్యోగము

భారతదేశములో నిరుద్యోగుల సంఖ్యను తెలుపు లెక్కలుంచబడుట లేదని స్టీఫెన్ డేవిస్‌గారి ప్రశ్నకు ప్రత్యుత్తరమొసంగుచు ఎమెరీగారు చెప్పిరి.

ఎన్ని లక్షల మంది నిరుద్యోగులు కలరో తెలుపవలెనని డేవిస్‌గారు కోరగా లక్షల తరబడిన భారతదేశములో నిరుద్యోగులు లేరని ఆయన చెప్పెను.

గనులలో పని

మరియొక ప్రశ్నకు ప్రత్యుత్తర మొసంగుచు భారతగనులలో పనికాలము, జీతభత్యములు, ప్రమాదములను గూర్చి ఎమెరీగారు లెక్కలు తెలిపిరి. గనుల సమీపాన జీతభత్యములను పెంచు విషయమై విచారణ జరుగుచున్నదని ఆయన చెప్పెను.

"ఎంతమంది చనిపోయారో ఎవరికితెలుసు"

ఇండియాఆకలిచావులు: కామన్సులో ఎమెరీబాబు

ఒకేచోటనున్న కాంగ్రెస్‌నాయకులకు సమాలోచనావకాశములు

అర్జెంటైనాలో ప్రతిష్టంభన

మాంటివిడియో, జనవరి 28:

నిన్నరాత్రి జేయ, న్యాయ శాఖల మంత్రులు, మరికొందరు గొప్ప ప్రభుత్వోద్యోగులు రాజీనామా లివ్వడంతో అర్జెంటైనాలో ప్రతిష్టంభన ఏర్పడింది.

లెనిన్‌గ్రాదుకు ఇక శత్రుభయంలేదు

ఉత్తరరంగంలో సోవియట్ విజయం

700 గ్రామాలు రష్యన్‌సేనల వశమైనవి

మాస్కో, జనవరి 27:—

లెనిన్‌గ్రాదు నగరమునకు చుట్టుప్రక్కలనున్న ప్రాంతములం దంతటను అర్ధచంద్రాకారముగా జర్మనులు ఆక్రమించుకొని మూడున్నర పుల మట్టడించియుండిరి. ఈవిధంగా రెండు సంవత్సరములనుండియు లెనిన్‌గ్రాదునగరం జర్మనులచే ముట్టడింపబడియున్నది. కాని గత 12 దినములలో రష్యను సేన విజృంభించి జర్మనుసేనలను లెనిన్‌గ్రాదునుంచి పలువైపులుగా పోయెడి రైలుమార్గముల వెంట దూరంగా తరిమివేసెను. లెనిన్‌గ్రాదునుంచి పాతికమైళ్లవరకు గల ప్రాంతములో శత్రుసేనలు లేకుండా తరిమివేశారు. లెనిన్‌గ్రాదు ముట్టడి యింతటితో తుదముట్టినది. లెనిన్‌గ్రాదునగర విమోచన రష్యనులకు అఖండవిజయం కనుక యీవిజయమూచకంగా నేటిరాత్రి 8 గం॥ లకు మాస్కోనగరంలో 324 ఫిరంగులు 24 పర్యాయములు కాల్చబడునని స్టాలిను ప్రకటించెను.

లెనిన్‌గ్రాదునగరము చుట్టును ప్రబల దుర్గస్థానములుగా ఉండి లెనిన్‌గ్రాదును రక్షించుచుండిన యీదినవ పట్టణము లన్నియు జర్మనుల చేతులలోనుండి తిరిగి రష్యనులవశమైనవి. (1) క్రాస్నోయీసెలో (2) రోషా (3) ఉలిస్కు (4) పుష్కిను (5) పావలోస్కు (6) మాగా (7) ఉలియనోవ్కా (8) గచీనా మున్నగునవి రష్యరమి 700 గ్రామాలు విమోచింపబడెను. ఈ గ్రామాలు యీ పట్టణాలు లెనిన్‌గ్రాదు నుంచి 36 మైళ్ల మొదలు 56 మైళ్లవరకు విస్తరించియున్నవి.

జపాన్ నౌకాబలం

రిజర్వులో చాలా వున్నదని మిత్ర నౌకాదళాధిపతి ప్రకటన

వాషింగటన్, జనవరి 27:—

తమ పెద్ద పెద్ద నౌకాదళముల నన్నిటినీ జపానువారు రిజర్వులో వుంచిపెట్టినారనీ, పసిఫిక్ రంగంలో మిత్రబల నౌకాబలములతో అనువైనచోట ఢీకొని వాటిపై గట్టిదెబ్బ తీయవలెనని శత్రుసంకల్ప మనీ రియర్ అడ్మిరల్ ఓస్బోర్న్ నేడు ప్రకటించెను.

దక్షిణ పసిఫిక్‌లో 15 మాసములు సర్వీసుచేసి ఓస్బోర్న్ అమెరికాకు తిరిగి వచ్చివున్నాడు.

రోమ్‌యుద్ధానికి సన్నాహాలు

అమెరికన్ యుద్ధ కార్యదర్శి ప్రకటన

మిత్రసేనల తరుముటకు నాజీసైనిక సమీకరణ

ఆల్జీర్సు, జనవరి 27:—

లిట్టోరియాకు వైరృతిగా మిత్రసేనలకు జర్మనుసేనలతో తీవ్రపోరాటం జరిగినది. జర్మనుల తాలూకు హెర్మన్ గోరింగ డివిజను అనబడు టాంకుడివిజను యీ యుద్ధరంగంలోనికి వచ్చింది. ఈ పోరాటంలో 120 మంది జర్మనులు మరణించారు. మిత్రసేనలు రోము దండయాత్రకై కెట్టాను ఆంకియోనేపులో దిగి రోమువీదకు దండయాత్ర సాగించినప్పుడు జర్మనుసేనలతో మిత్రసేనలకు ఇదే మొదటి పోరాటం. అటు జర్మనులకు ఇంకా కొత్త సేనలు వచ్చి కలియుచున్నవి. మిత్రసేనలకు కూడా కొత్తసేనలు కొత్త టాంకుదళములు సహాయార్థంగా వచ్చి చేరుచున్నవి. ఉభయ సైన్యములబలము మరింత తీవ్రమగుచున్నది. లిట్టోరియా సమీపంలో పెద్ద విమానాశ్రయము కలదు. ఇది కోస్తానుంచి 2 మైళ్ల దూరంలో ఉన్నది.

అమెరికన్ యుద్ధకార్యదర్శి ప్రకటన

అమెరికా యుద్ధశాఖాకార్యదర్శియగు స్టిమ్సనుగారు జరుగుచున్న పోరాటమును గూర్చి యీ క్రిందిరీతిగా అన్నారు:- జర్మనులు రోమునకు దక్షిణంగా చాలా ప్రబలంగా యుద్ధం చేస్తారు. మిత్రసేనలను తరిమి వేయు ప్రతీకారానికి త్రోసివేయాలని పట్టుదలగా పోరాడుచున్నారు. జర్మనులు అందుకోసమై విశేషంగా సేనను అక్కడ సమకూర్చుచున్నారు. ఇంకా అప్పటికైనా రోముయుద్ధం రాలేదు. ఇదంతా దానికి నాంది ప్రస్తావన. రాబోయేదాని అమెరికను సైనికులు చాలా మంది దాటి ఆవలిదొడ్డున స్థానబలిమి ఏర్పరచుకొనుచున్నారు.

మాంటీక్రాసీ పర్వతమును తిరిగి ఫ్రెంచి సైనికులు పట్టుకున్నారు. (రాయిటరు)

గాంధీజీ అభిప్రాయాల ప్రకటింపరాదు

న్యూఢిల్లీ, జనవరి 27:—

ఢిల్లీలో ప్రచురింపబడే "హిందూస్థాన్ టైమ్సు" పత్రికకున్నూ "నేషనలుకాల్" పత్రికకున్నూ ఇండియా డిఫెన్సురూల్సు ననుసరించి యీ క్రిందిరీతిగా ఢిల్లీ చీఫ్‌కమిషనరు ఉత్తరువు జారీచేసెను. 1942 సం॥ ఆగస్టు 8 వ తేదీకి పిమ్మట గాంధీజీ, జేసినటువంటి అభిప్రాయ ప్రకటనగా ఎంచబడే ఏ ప్రకటనయైననూ. లేదా గాంధీజీ చేసినట్లుగా ఆరోపింపబడిన ఏప్రకటనమున్నూ, అక్రమ సంఘంగా నిషేధింపబడినయే కాంగ్రెసు కమిటీలోని సభ్యుడు చేసినటువంటి అభిప్రాయప్రకటనయున్నూ, అట్టి అభిప్రాయ ప్రకటనలను గూర్చిన వ్యాఖ్యానములున్నూ పై చెప్పిన రెండు పత్రికల తాలూకు ఏ సంచికలో నైననూ ముద్రించి వెల్లడించుటకు పూర్వము ఢిల్లీలోని స్పెషలు ప్రెస్ అడ్వైజరుకు పరిశీలనార్థం దాఖలు చేయవలెను. స్పెషలు ప్రెస్సు అడ్వైజరు అంగీకారం లేనటువంటి పై చెప్పిన విషయము లేవియైననూ సదరు పత్రికలలో ప్రకటించరాదు.

తుంగభద్ర నీటిపంపకం ఒడంబడిక

మద్రాసు, మైసూరు ప్రభుత్వములమధ్య రాజీకుదిరింది

బెంగుళూరు, జనవరి 27:

తుంగభద్ర నీటి పంపకం విషయమై, మైసూరు, మద్రాసు ప్రభుత్వములకు నిష్కర్షయైన ఒడంబడిక కుదిరిందని నమ్మకంగా తెలియవచ్చింది.

మద్రాసు గవర్నరుకు అడ్వైజరు శ్రీ ఎస్. వి. రామమూర్తిగారికి మైసూరుదివాన్ శ్రీ యన్. మాధవరావుగారికి ఇందుకు సంబంధించి జరుగుచూవుండిన చర్చలు నేడు పూర్తియైనవి. ఈ వేళ చర్చల సమయంలో మైసూరుప్రభుత్వం చీఫ్ ఇంజనీర్, పి. వి. డబ్ల్యు డి. సెక్రటరీ నరసింహయ్యగారలు హాజరైవుండిరి. శ్రీ యస్. వి. రామమూర్తిగారి వెంట మద్రాసుప్రభుత్వపు ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ వెళ్లివుండెను. చర్చలలో ఆయన కూడా పాల్గొన్నాడు.

బాంబు ప్రేలుడు

మచిలీపట్నం, జనవరి 28:

"ఏవయ్యా, ఇది తీసుకొని ఇంత మిఠాయి పెడ్తావా?" అని, పుంగనూరు తాలూకా కొగిలేరు గ్రామంలో ఒక ముసలివిడి తనకు దొరికిన ఒక లోహం వస్తువు తీసుకొని కోమటింటికి పోయి అడిగింది. ఎత్తుకు ఎత్తు మిఠాయి ఇచ్చేపద్ధతి ఆ వ్యాపారిది. త్రాసులో పెట్టి తూస్తూంటే ఎంతమిఠాయి వేసినా సరిపోవడంలేదు. ముసలివిడి తన్ను మోసంచేస్తున్నదని అనుమానపడ్డాడు. ఆ దేమిటో తెలుసుకోవాలని అనుకున్నాడు. నేలకేసికొట్టినాడు. బాంబుప్రేలింది. కోమటి అముసల్దీ, ప్రక్కనవున్న బద్దను పిల్లలూ పిల్లలుతెలివి పంటనే మరణించారు.

ఏలూరు మునిసిపాలిటీ, ఏలూరు.

టెండరు నోటీసు

దిగువ బాధలా రోడ్లకు పైన బిటుమెన్ సెమిగ్రౌట్ చేయుటకు 10-2-1944 మ॥ 3-0 గం॥ లోపుగా దిగువవారికి చేరులాగున సీలుచేసిన టెండర్లు కోరబడుచున్నవి. వివరములు గల స్పెసిఫికేషను, టెండరు ఫారములు రు 5/-లు చెల్లించి దిగువ సంతకము చేసిన వారివద్దనుండి తీసికొనవచ్చును. టెండర్లు అదేరోజున సా॥4గం॥లకు తెరవబడును.

1. కృష్ణాకెనాల్ పడిగట్టు పైపురోడు (మిగిలినభాగం) అంచనా మొత్తం రు 3,450/-
2. చెరువుగట్టు రోడు (మిగిలిన భాగము) ... ... రు 5,150/-
3. పోస్టుఆఫీసు రోడు; మెయిన్ బజారు రోడు జంక్షన్ నుండి కృష్ణా కెనాల్ రోడు జంక్షన్ వరకు: అంచనా మొత్తము ... రు 12,000/-
4. పవరుపేటలో 16 క్రాస్ రోడు ... ... రు 7,050/-
5. పవరుపేటలో 7 క్రాస్ రోడు ... ... రు 11,950/-

సదరు పనులకు కావలసిన బిటుమెన్ యిదివరకే నిలవయుంచవలసినది. అది డిపార్టుమెంటు ద్వారా సప్లయి చేయబడును.

మున్సిపల్ ఆఫీసు, ఏలూరు, 20-1-1944. } ఎస్. అంకన్న, కమీషనరు.

మూడు నక్షత్రాల

సర్వదా మేలైనదనుభవజ్ఞులు ఆరోగ్యాని కవసరమైన ఎ. బి. సి. డి. విటమినులు కలవు. తులిగారుండును. క్రొవ్వులేదు. ఏజన్సీ వివరములకు వ్రాసికొనుడు:—

(T. BROS.) Agency Depot, Box No. 5515 BOMBAY.



సహజంగా, ఆమె తన ముద్దుల కుమారుణ్ణి చూసుకొని గర్వపడుతున్నది. అయితే, ఈ తల్లి లక్ష్యమయ్యే గర్భాశయ రోగ నివారణౌషధాలలో ఉత్తమమయిన శాంతి అశోకను సేవించి, స్త్రీల ఆరోగ్యాన్నీ అందాన్నీ వాతావరణంచేసే ప్రత్యేక స్త్రీ వ్యాధులు రాకుండా తనను కాపాడుకొని సుఖంగా వున్నది.

శాంతి అశోక

ఉత్తమ గర్భాశయ రోగనివారిణి

శాంతి కుటీరం, తణుకు. ప. గోదావరి

సోల్ ఏజంట్లు:- శ్రీ కృష్ణా జనరల్ స్టోర్సు, తణుకు

SAK 5 TG

నోటీసులు

1943 ఇండియా కాంగ్రెస్ అప్పు విషయములోను దెంగుపాటు, బొనేషన్ యూనియన్ లిం॥ ఆఫ్ రైల్వేస్ విషయములోను

ఇందుమూలముగ తెలియజేయున

దేమనగా, రూపాయిలో రు 0-1-4¼ వంతున ఫైనల్ డివిడెండు డిక్లేరు చేయబడినది. సదరు డివిడెండు, దెంగుపాటు, సి. అండ్ ఎం. స్టేషన్, నెం. 47, కాల్ బరన్ రోడు నందలి అఫీషియల్ లిక్విడేటర్ గారి ఆఫీసులో 1944 మార్చి 1-వ తేదీ నెల్లింపబడును. ఈ డివిడెండులో షాగ్గాను టకు అర్హత గల ప్రతివారికి ఆనిధము గా నోటీసు పంపబడును. అట్టి నోటీసు చూపిం చినవారే సొమ్ము యివ్వబడును.

బి. జి. కోసల్‌రాం,
అఫీషియల్ లిక్విడేటరు.

దెంగుపాటు. 26-1-44. | బొనేషన్ యూనియన్ లిం॥ ఆఫ్ రైల్వేస్, దెంగుపాటు.

మా అన్న ముచ్చుగుట్ట రెడ్డెప్ప

ఆరు సంవత్సరములక్రింటట చనిపోయినాడు. అతనికి 10 సం॥ల కుమార్తె మద్దక్క, 7 సం॥ముల కుమారుడు సిద్దప్ప ఉన్నారు. అతనిభార్య బయ్యక్క మైనర్ సిద్దప్పను పిలుచుకొని కొంత దవాస్తిని తీసికొనిపోయినది. ఇప్పుడు ఆస్తిని పరాధీనముచేయుటకు ప్రయత్నించినట్లు తెలియుచున్నది. పెనిమిటిచేసిన ఋణములు లేవు. అప్పుచేయవలసినకారణముగాని, ఆస్తిని అమ్మవలసిన అవశ్యముగాని లేదు. ఆమె యేలాటి పరాధీనముచేసినను అది చెల్లనేరదు. మైనర్ల వ్యవహార మున్నదనియు ఆక్షేపిస్తే మా స్వాధీనములో ఉన్నదనియు ఇందుమూలకముగ తెలియపరచనమైనది.

పట్టణపల్లి పవనపల్లి తా॥ 26-1-44. | ముచ్చుగుట్ట సుబ్బరాయుడు, ముచ్చుగుట్ట రెడ్డెమ్మ.

మద్రాసు హైకోర్టు

సి. ఎస్. నెం. 271 ఆఫ్ 1943.

వాదులు:—వేముల వెంకటేశంనాయుడు, ఇంకొకరు.

ప్రతివాదులు:—గాదిరెడ్డి కృష్ణయ్య నాయుడు, ఇంకా యితరులు.

గాదిరెడ్డి భక్తవత్సలు నాయుడుగారికి (6-వ ప్రతివాది) నాయుడుపేట.

ఇందుమూలముగా తెలియజేయున

దేమనగా, మద్రాసు, పేపేరి నెం. 37, మాడెక్స్ స్ట్రీట్‌యొక్క ఇల్లు, స్థలమున్నూ యితరవారు రావలసిన లాభములున్నూ వగైరా రాబట్టుకొనుటకు వాదులు, నిన్నుగూడ కలిపి ప్రతివాదులపై దావా తెచ్చినందున ఈ ప్రకటనతేదీ లగాయతు మూడు వారములలోగా నీవు వ్రాతమూలకమయిన స్టేటుమెంటు దాఖలు చేయవలసియున్నది. లేనియెడల దావా నీ పరోక్షమున పరిష్కరింపబడును.

వి. రాధాకృష్ణయ్య,
గొల్లపూడి వెంకటరామశాస్త్రి,
వాదులతరపు అడ్వొకేట్లు.

కుష్ఠు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో. (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

ఏ వయసులోనైనా అజీర్ణము కడుపులోని అన్ని జబ్బులకు నిరపాయకరమైనది

HEWLETT'S

హ్యూలెట్సు మిక్చర

70 యేండ్లకుపైగా పేరొందినది.

4 ఔన్సులు 10 ఔన్సులు సీసాలలో దొరకును.

కెమిస్టులందరివద్దను బజారులలోను దొరకును.

గంటల పంచాంగం

స్వభాను సం॥ మాఘ శు॥ చవితి 1944 సం॥ జనవరి 29 శనివారం

శ॥ న మ 1-42 పూర్వా మ 1-48 వర్జ్యం రా 10-49 ల12-19 కు

శు॥ పంచమి జనవరి 30 ఆదివారం

ఆ॥ పం ఉ11-24 ఉత్తర ఉ1-20 వర్జ్యం రా 11-44 ల 1-15 కు



ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ మాఘ శు॥ తృతీయ శుక్రవారము

మిత్రరాజ్యాలకు పరీక్ష

భారతదేశమును సంపూర్ణ స్వాతంత్ర్య ప్రతిపత్తిగల దేశముగ నంగీకరించి తక్షణమే తదనుగుణమగు ప్రకటన గావింపవలెనని మిత్రరాజ్యముల గోరుచు లండను సభవారు గావించిన తీర్మానము అనవసరమైన దని యెవరును చెప్పజాలరు; ప్రపంచజాతు లన్నిటికిని స్వాతంత్ర్యమును వాగ్దాన మొనర్చుచు చర్చిలు రూజ్వెల్టులు 'అట్లాంటిక్ ప్రకటన'ను గావించి మూడువత్సరములైనది. నాటి నుండియు, ప్రపంచమున వివిధజాతుల స్వాతంత్ర్య సముద్ధరణయే ఈ మహాసంగ్రామముయొక్క ప్రధాన లక్ష్యమని మిత్రరాజ్యము లన్నియు ప్రకటించుకొనుచున్నవి. కాని బ్రిటిషు ప్రభుత్వము మాత్రము. తనతో గలసి అక్షరాజ్యములపై సంగ్రామము సాగించుచున్న భారతదేశముపట్ల గాని, బ్రిటిషు సామ్రాజ్యస్థములగు నితర దేశములపట్లగాని, ప్రజాస్వాతంత్ర్య సిద్ధాంతము నేమాత్రము నమలు జరుపుట లేదు సరిగదా, సంగ్రామానంతరమైనను, ఈ దేశములపై తన పట్టు నేమాత్రము సడలించు చిహ్నములు గనుపింపవు.

సంగ్రామానంతరము భారతదేశమునకు స్వాతంత్ర్యము నొసగు నుద్దేశము బ్రిటిషు ప్రభుత్వమునకేమాత్ర మున్నను ఆంగ్లదేశమున అచిరకాలములో జరుగనున్న అధినివేశముల సమావేశమునకు, భారతదేశమును గూడ ఆహ్వానించి యుండెడిది. హాలిఫాక్సు ప్రభువీనమహావేశముయొక్క ప్రాధాన్యతను వివరించుచు, బ్రిటిషు దేశమొంటరిగ మైనచో, ఎక్కువ పలుకుబడి నందజాలదనియు, అందుచే అధినివేశములను బ్రిటను కలసి అంతర్జాతీయ వ్యవహారములలో తమ ప్రాధాన్యతను నిలబెట్టుకొనవలసియున్నదనియు దెలిపెను. రానున్న అధినివేశ సమావేశమునందు, యుద్ధ నిర్వహణ వ్యవహారములే గాక, వివిధ అంతర్జాతీయ రాజకీయార్థిక సమస్యలయందు బ్రిటను అధినివేశములును కలసి అనుసరింపదగు విధానము గూడ చర్చకు వచ్చునని ఇతర బ్రిటిషు నాయకులు గూడ స్పష్టముగనే దెలుపుచున్నారు. అనగా బ్రిటిషు సామ్రాజ్యముయొక్క విదేశాంగ విధానమీ సమావేశమున నిర్ణయింపబడునన్నమాట. అయినను, ఇంతముఖ్యమగు సమావేశమునకు భారతదేశపు ప్రతినిధి నెవరిని ఆహ్వానింపలేదు; సరిగదా బ్రిటిషు సామ్రాజ్యకూటమియందు భారతదేశము సరిసమాన భాగస్వామిగ నుండునను సూచనగూడ యెచటను గనుపింపదు. సంగ్రామము ముగియగనే, భారతదేశమునకు స్వాతంత్ర్యము నొసగు ఉద్దేశ మేమాత్రమున్నను, ఈ విధముగ వదలివేసి యుండెడివారుగారు; అంతియగాదు ఇంతవరకును బ్రిటనుమాత్రమే ఈ దేశమున పరిపాలనాధికారముల చలాయించుచు ప్రత్యేక హక్కులననుభవించుచున్నది. ఇకమీద బ్రిటనుతో బాటు ఇతర శ్వేత అధినివేశములు గూడ భారతీయులపై నెక్కిత్రొక్కు సూచనలుగూడ కనుపించుచున్నవి.

కాంగ్రెసువారు జపాను అభిమాను లని, అమెరికాయందును ఇతర దేశములందును ప్రచారమొనర్చుచు, జపానుపై జయప్రదముగ యుద్ధము సాగించుటకు సంగ్రామము ముగియువరకు పరిపాలనాధికారమును తనచేతులయందుంచుకొనుటవసర మని బ్రిటిషు ప్రభుత్వ మింతవరకును దెలుపుచున్నది. మిత్రరాజ్యములలో కొందరైన నీయారోపణలు నిజమని భ్రమించి, బ్రిటిషు ప్రభుత్వ మనుసరించుచున్న విధానము సరియైనదే నని తలచి యుండువచ్చును. కాని, కాంగ్రెసు కార్యసంఘసభ్యురాలగు సరోజినీదేవి, కాంగ్రెసుపై గావింపబడిన ఆరోపణలెంత అసత్యములో స్పష్టముగ వెల్లడించినది. ఆమె దెలిపినట్లు, బ్రిటిషు రాజకీయనాయకులు అక్షరాజ్యముల దురాక్రమణలనసహించి ఏదో విధముగ సర్దుకొని పోజూచుచున్న రోజులలోనే, కాంగ్రెసు, జపాను చర్యలను, నియంతల దురాక్రమణలను తీవ్రముగ ఖండించి యుండెను. జపాను భారతదేశముపై దండెత్తి వచ్చుచో ప్రతిఘటించుటకు గాంధిమహాత్ముడు స్పష్టమగు కార్యక్రమమును గూడ నిర్ణయించి యుంచెను. అట్టి కాంగ్రెసు, జపాను అభిమాని యను ప్రచారము బ్రిటిషు సామ్రాజ్యవాదులు స్వార్థభావముతో కల్పించినది గాని నిజముగాదని మిత్రరాజ్యములును, అమెరికాయును ఇప్పటికైన దెలిసికొనియుండవలెను. భారతదేశమునకు వెంటనే స్వాతంత్ర్య మొసగుట వలన, యుద్ధప్రయత్నములకు భంగము గలుగదు సరిగదా- సత్వరముగ జపాను నోడించుట కదియే తారకమంత్రము. కనుక భారతస్వాతంత్ర్యసమస్య నట్టి యారోపణలతో బుట్టదాఖలు చేయుటకు వీలులేదు. అమెరికాకును, ఇతర మిత్రరాజ్యములకును భారత స్వాతంత్ర్యసమస్య అగ్నిపరీక్షవంటిది. వీరి సంగ్రామాశయముల నిజస్వరూప మీ పరీక్షలో బయల్పడిపోవును.

పత్రికారచయితల అభ్యుదయం

ఉపసంఘ సమావేశం

లాహోరు, జనవరి 27:

పత్రికారచయితల ఆర్థికస్థితిని అభివృద్ధి పరుచుటకు అఖిలభారత పత్రికాసంపాదకుల మహాసభ స్థాయిసంఘము నియమించిన ఉపసంఘసభ్యులు కేలీ, శ్రీ శివరావు, శ్రీ యం. సుబ్రహ్మణ్యన్ గార్లు గత మంగళవారం ఢిల్లీలో సమావేశమై త్రిబ్యూను సంపాదకులైన శ్రీ యం. సుబ్రహ్మణ్యన్ గారిని యీ కార్యమునకుగాను కన్వీనరుగా నియమించిరి. రాష్ట్రీయపత్రికాసమితుల సంఘాలకును, దేశమున గల పత్రికారచయితల సంఘాలకును శ్రీ సుబ్రహ్మణ్యన్ గారు లేఖలు వ్రాసి పత్రికారచయితల స్థితిగతులను గూర్చి సమాచారములు తెలుసుకోవలసిందిగా కోరబడిరి. ఈ వివరాలు తెలిసిన తరువాత ఉపసంఘంవారు పత్రికాయజమానులతో సంప్రదిస్తారు.

బీహారుగవర్నరు

పాట్నా, జనవరి 27:—

బీహారుగవర్నరు సర్ టి. జి. రుదర్‌ఫోర్డు గారు సెలవులో వెళ్లుచుండుటచే వారికి బదులు ఆర్. బి. మడ్డీగారే యింకా తాత్కాలికముగా బీహారు గవర్నరుగా నుంటారు.

మధ్యప్రాచ్య దేశములకు సరుకుల సరఫరా

ఇండియా ప్రభుత్వమువారి తాత్కాలిక నిర్ణయములు

(స్వకీయవిలేఖరి)

న్యూఢిల్లీ, జనవరి 27:—

మధ్యప్రాచ్యదేశ ప్రభుత్వముల ప్రతినిధి మేజర్ బ్రౌనుగారు ఈవారము ఢిల్లీవచ్చి భారతదేశమునుండి మధ్యప్రాచ్య దేశములకు సరుకులను సరఫరాచేయు విషయమై ఇండియా ప్రభుత్వాధికారులతో చర్చించిరి. ఈ చర్చల ఫలితముగా తాత్కాలిక నిర్ణయములు గావింపబడెనని తెలియుచున్నది. ఈ నిర్ణయముల ననుసరించి ఇండియా-మధ్యప్రాచ్య దేశములమధ్య జరుగు వర్తకము సాధారణ వాణిజ్యమార్గములలో జరుగును. ఇదివరకు వర్తకము చేయుచుండిన ప్రముఖ రవాణావ్యాపారస్థులే యికముందు గూడ వ్యాపారము సాగించుచుందురు. భారతదేశమునుండి మధ్యప్రాచ్య దేశములకు పోయెడి సరుకుల రవాణాకును మధ్యప్రాచ్యమునుండి ఈ దేశమునకు దిగుమతియగు సరుకుల రవాణాకును పరస్పర సమాశ్రయభావ మేర్పరుపబడును. ఎగుమతి లైసెన్సు పత్రములు దిగుమతి లైసెన్సు పత్రములకు అనుగుణముగా నుండును. పరిసర దేశములలో భారతసరుకులు విపరీత ధరలకు అమ్మబడుచున్నవను ఫిర్యాదులు వచ్చుటచే ఈ యేర్పాటుకు ప్రత్యేక ప్రాముఖ్య మొసంగబడుచున్నది. ఈ దేశములలోను, భారతదేశ సరుకులకు మంచి గిరాకీయున్న, మధ్యప్రాచ్య దేశములలోను సరసమైన ధరలను నిర్ణయించుటకు గూడ ఈ యేర్పాటు అవకాశ మొసంగునని తెలియుచున్నది.

రాబడిపన్నువల్ల ఆదాయము 120 కోట్లు

గత 5 సం॥లలో రాబడిపన్నువల్ల కేంద్ర ప్రభుత్వమువారికి వచ్చు ఆదాయము 18 కోట్లనుండి 120 కోట్ల వరకు పెరిగినది. యుద్ధమునకు పూర్వము రాబడి పన్నువల్ల సాలుకు 18 కోట్లు వచ్చుచుండెను. ఈ సంవత్సరము 102 కోట్లు వచ్చునని గత ఫిబ్రవరిలో ఆర్థికసభ్యుడు అంచనా వేసియుండెను. కాని 120 కోట్ల వరకు వచ్చునని ఊహింపబడుచున్నది. ప్రస్తుత పన్నుల మూలకముగా 1944-45 సం॥లో ఆదాయం యింకను హెచ్చువచ్చును. పన్నులే హెచ్చింపబడునని యు, ఈ హెచ్చింపుమూలకముగా ఆదాయము యింకా పెరుగునని యు ఊహింపబడుచున్నది. కేంద్రప్రభుత్వమువారి ఆదాయము విపరీతముగా పెరుగుటచే రాష్ట్రముల పాటా గూడ యిదివరకెన్నడును కనివిని యెరుంగనంతగా పెరుగును. ఇప్పుడు అమలులో నున్న రివైజ్డు స్కీము ననుసరించి ఫెడరల్ పన్నులు, సర్ ఛార్జీలు, కంపెనీల ఆదాయములపై పన్నులు, ఫీఫ్ కమిషనరు రాష్ట్రముల యందలి ఆదాయపుపన్నుల మూలకముగా వచ్చు కొద్దిమొత్తము కేంద్రరాష్ట్రీయ ప్రభుత్వముల పంపకమునుండి మినహాయింపబడినది. వ్యక్తులపై విధింపబడు హెచ్చులాభాల పన్నుగూడ పంపకమునుండి మినహాయింపబడును. పైని ఉదాహరింపబడిన పన్నులను మినహాయించి తక్కిన మొత్తమును రాష్ట్రములకు కేంద్ర ప్రభుత్వమునకు సమానముగా పంచెదరు. కేంద్రప్రభుత్వము 450 కోట్లు యెక్కువ పుచ్చుకొనును.

టెలిఫోనుశాఖను ప్రత్యేకించిరి

జనవరి 31 తేదీన పని చాలించుకొనుచున్న ఎన్. సూర్ గారిస్థానే జేమ్సుగారు టెలిఫోనుశాఖ డిప్యూటీడైరెక్టర్ జనరలుగా నియమింపబడిరి. ప్రభుత్వమువారు టెలిఫోను శాఖను, తంతిశాఖనుండి పూర్తిగా వేరుచేసి దానిని డెప్యూటీ డైరెక్టరు జనరలు వశము గావించిరి.

ఇప్పుడు దిగుమతుల ఛీఫ్ కంట్రోలరుగా నున్న రామచంద్రగారు భూఖండాంతర భారతీయులశాఖాకార్యదర్శి యనునని తెలియుచున్నది.

కేంద్ర అసెంబ్లీ

కొత్త అధికార బిల్లులు

న్యూఢిల్లీ, జనవరి 27:

ఫిబ్రవరి 7 వ తేదీన కేంద్ర అసెంబ్లీ సమావేశం మొదటిరోజున నాలుగు కొత్త అధికార బిల్లులు ప్రవేశపెట్టబడును.

బొగ్గు గనులచట్టం సవరించుటకు డా॥ అంబేద్కరు గారి బిల్లు,

ఇండియను కంపెనీల చట్టము సవరించుటకు సర్ అజీజుల్‌హక్ గారి బిల్లు,

ఇండియను ప్రమాణికచట్టము సవరించుటకు సర్ నురుల్లా దెవూరుగారి బిల్లు,

తెంకాయల ఉత్పత్తికి అమ్మకానికి నిధి ఏర్పాటుచేయాలని జే. డి. టైసన్ గారి బిల్లులు ప్రవేశపెట్టబడును.

వివాహాలకు సంబంధించు హిందూ న్యాయశాస్త్రం క్రోడీకరించాలని లా మెంబరు సర్ అశోకరాయి గారు బిల్లును ప్రతిపాదింతురు.

స్వాతంత్ర్యదినోత్సవాలు

అరెస్టులు

కలకత్తా, జనవరి 27:—

స్వాతంత్ర్యదినోత్సవం సందర్భమున నిన్న శ్రద్ధానందపార్కులో అరెస్టయిన మరి 5 గురిని పోలీసులు యీ దినం రాజధాని ప్రధాన మేజస్ట్రేటు ఎదుట హాజరుపరచిరి. మేజస్ట్రేటు వారిని రిమాండులో నుంచెను.

సూరత్‌లో అరెస్టులు

సూరత్, జనవరి 26:—

బర్డోలీతాలూకాలో ఒక గ్రామమందు ఒక స్త్రీతో సహా అయిదుగురిని పోలీసులు స్వాతంత్ర్యదినోత్సవం సందర్భమున అరెస్టు చేసిరి.

ప్రొఫెసరు అరెస్టు

కరాచీ, జనవరి 27:—

రెనుక రంగూను విశ్వవిద్యాలయంలో ప్రొఫెసరుగా నుండిన శ్రీ యం. బి. ఖన్నాగారు మరిద్దరు కాంగ్రెసు వాదులు నిన్న సాయంత్రం స్వాతంత్ర్యప్రమాణం చదువుతూ ఉండగా పోలీసులు వారిని అరెస్టు చేసిరి. నగర మేజిస్ట్రేటు వారికి రెండు 6 నెలల కఠినశిక్ష విధించెను. స్వాతంత్ర్యదినోత్సవసందర్భమున అరెస్టు అయిన కొందరు స్త్రీలను నిన్నరాత్రి వదిలి వేసిరి.

కాశీలో సభ

కాశీ, జనవరి 27:—

స్వాతంత్ర్యదినోత్సవం సందర్భమున నిన్న సాయంత్రం టౌను హాలు మైదానమందు స్థానిక కమ్యూనిస్టుపార్టీ యాజమాన్యమున బహిరంగసభ జరిగెను. కాంగ్రెసు నాయకులను విడుదల చేయాలని కాంగ్రెసులీగు ఐక్యత సిద్ధించాలని కోరుతూ తీర్మానాలు గావింపబడెను. శ్రీ ఆర్. యస్. పండిట్ గారి మరణమునకు సంతాపము దెలుపుతూ సభవారు తీర్మానం గావించిరి.

పత్రికా సంపాదకునిపై కేసు

కరాచీ, జనవరి 27:—

హిందూసంసార్ వారపత్రికలో ప్రకటితమైన ఆక్షేపణీయమగు వ్యాసమునకై సంపాదకుడు శ్రీ ఆర్. పి. సదరంగానిగారిని దేశరక్షణ నిబంధనల క్రింద ప్రాసిక్యూషను చేయుటకు సింధుప్రభుత్వం ఉత్తరువు చేసినది. శ్రీ సదరంగానిగారు యీ దినం మేజస్ట్రేటు ఎదుట హాజరైరి. రూ 300 బాండుతో వారికి బెయిలు యివ్వబడెను.

9 ఏళ్ల బాలుర అరెస్టు

ఢిల్లీ, జనవరి 27:—

ఆక్షేపణీయమగు కరపత్రములను పంచుతూ వున్నందుకు వార్‌గంజ్‌లో అరెస్టుకాబడిన 9 సంవత్సరాల వయస్సుగల ఇరువురు బాలురను అడిషనల్ జిల్లా మేజస్ట్రేటు గారి యెదుట హాజరుపరచగా ఒకవారం రోజులు రిమాండులో వుంచవలసిందని ఉత్తరువులు చేసినారు.

న్యూఢిల్లీలో 'ప్రేలుడు'

జనవరి 27:—నిన్న మధ్యాహ్నం ఇక్కడి సినిమాహాల్లో ఒక బాంబు ప్రేలినదనీ, ఎవ్వరికీ దెబ్బలుతగ్గలేదనీ తెలియుచున్నది. పోలీసువారు విచారణ చేస్తున్నారు. ఇంతవరకు అరెస్టు లేవీ జరుగలేదు.

గూడూరు

26 ఉదయము మద్దేటి వీరసుబ్రహ్మణ్యం గారు గూడూరు బజారులోను తదితర స్థానములలోను జాతీయ పతాకములను నిలకొల్పిరి. 9 గంటలకు పోలీసువారు వచ్చి ఆ జెండాలన్నిటిని ఎత్తుకొని పోయిరి. విద్యార్థిసంఘమువారు కట్టిన జెండాలను సైతము వెంట గొనిపోయిరి.

ఆత్కూరు

జనవరి 26: ఉదయం 8 గంటలకు కాంగ్రెసు, వైతుబాల సంఘాల యాజమాన్యాన్ని బాలభారతీ పుస్తకభాండాగారమునుండి బ్రహ్మాండ ఊరేగింపుతో నగర సంకీర్తన చేయబడింది. ఊరేగింపులో "మహాత్మా గాంధీకిజై" జవహర్‌లాల్ నెహ్రూకిజై రాజకీయ ఖైదీలను విడుచలచేయాలి" స్వతంత్ర భారతకీజై మొదలగు నినాదాలతో తిరిగి లైబ్రరీవద్దకు చేరుకుని లైబ్రరీపై జాతీయ పతాకమును ఎగురవేసి పతాకవందనానంతరం స్వాతంత్ర్యప్రతిజ్ఞ తీసుకొనబడింది.

సుచనపల్లి

జనవరి 26: స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో విద్యార్థులు బీదలకు అన్నదానము నేర్పాటు గావించియుండిరి. శ్రీ నూతి రాధాకృష్ణయ్య, పాపన్న సప్తగాళ్లును, విద్యార్థులును ఇద్దరును ఇంటింటికి పోయి బిక్షయెంచిరి.

తిరుపతిలో నల్లురు అరెస్టు

జనవరి 27:—నిన్నటిదినము తిరుపతి పోలీసువారు స్వాతంత్రదినోత్సవం జరుపప్రయత్నించుచున్నారని డిఫెన్సు చట్టం 129 సెక్షను క్రింద నల్లురిని అరెస్టు చేసిరి. వీరివద్దనుండి కొన్ని కమ్యూనిస్టు కరపత్రములను తీసుకొన్నారు.

శ్రీ కొమ్ము రాఘవయ్యకు 6 నెలల కఠిన శిక్ష

ఇతరులకు కూడా చెరి ఆరునెలలు

చెన్నపురి, జనవరి 28:—

మొన్న స్వాతంత్ర్యదినోత్సవ సందర్భమున పూలంగడియెదుట అరెస్టు అయిన ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు స్థాయిసంఘ సభ్యుడు శ్రీ కొమ్ము రాఘవయ్యగారికి మూడో రాజధాని మేజిస్ట్రేటు శ్రీ ఏ. జయరామనాయుడుగారు యీ దినం దేశరక్షణ నిబంధనల క్రింద రెండు నేరాలకు చెరి మూడేసిమాసాలు మొత్తం 6 మాసాల శిక్షను విధించిరి.

ఇతరులకు శిక్షలు

రాజధాని ప్రధానమేజస్ట్రేటు శ్రీ బి. వెంకటేశ్వరన్‌గారు, శ్రీ చలమయ్యరెడ్డి, జి. వెంకటప్పయ్య, ఏ. గోపాలరావు, భాకూరు రామ్సింగుగార్లకు దేశరక్షణ నిబంధనలక్రింద చెరి ఆరునెలల కఠినశిక్షలు విధించిరి. పైవారు వేంకటేసులో వాగ్దానచేయబడిన శ్రీయుతులు చలమయ్య, వెంకటశేషయ్య, దక్షిణామూర్తి అనువారికి రాజధాని ప్రధాన మేజస్ట్రేటు దేశరక్షణ నిబంధనలక్రింద రెండు నేరాలకు చెరి ఒక నేరానికి 6 నెలల ప్రకారం మొత్తంమీద 6 నెలల కఠినశిక్ష విధించెను. స్వాతంత్ర్యదినోత్సవము సందర్భమున పైవిధముగా శిక్షింపబడ్డవారందరూ ఆంధ్రులే.

కడపలో నలుగురి అరెస్టు

జనవరి 27:—సి. వెంకోబరావు, పి. నరసింహారెడ్డి, ఎం. మాధవాచార్యులు, యస్. వరదారెడ్డిగార్లను, స్వాతంత్ర్యదినోత్సవ సందర్భమున ఇండియా రక్షణ చట్టముక్రింద అరెస్టుచేసి, కడప ఫస్టుక్లాసు సబ్‌డివిజనల్ మేజస్ట్రేటుగారైన శ్రీ కె. వెంకటస్వామి నాయుడుగారి యెదుట రిమాండుకై హాజరుపెట్టగా మేజస్ట్రేటుగారు రిమాండు ఇవ్వనందున, కడపజిల్లా పోలీసు సూపర్ ఇంటెండెంటుగారైన ఖాన్ బహదూర్ అబ్దుల్ రహిమాన్ సాహెబ్‌గారు 15 దినములు వారి నలుగురికి రిమాండు ఒసగి స్థానిక సబ్ జయిలులో యుంచనటుల ఉత్తరువు చేసిరి:—

బళ్లారిలో ఉపాధ్యాయుని అరెస్టు

జనవరి 27:—కాంగ్రెసు జెండా చేతపుచ్చుకొని కరపత్రముల పంచుతూవున్న కాలప్పాచారి అనే ఒక పంచాయితీబోర్డు స్కూలు పంతులిని నిన్న స్థానిక పోలీసు డిఫెన్సుచట్ట 129 సెక్షను క్రింద అరెస్టు చేసినారు.

తాడిపత్రి

జనవరి 27: నిన్న స్వాతంత్ర దినోత్సవ సందర్భమున చాలమంది తాలూకా లైబ్రరీ సంఘ ఆఫీసులో సమావేశమై స్వాతంత్ర ప్రతిజ్ఞను తీసుకున్నారు.

జాతీయ నాయకులను వెంటనే విడుదల చేయవలసినదని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ ఒక తీర్మానము చేసినారు.

జైదీలకు మర్జిగ

మదరాసు, జనవరి 28:—

మదరాసు ప్రభుత్వంవారు జెయిళ్లలో నున్న రాజకీయ జైదీలకు యిదివరకు తొలగించిన సౌకర్యములు తిరిగి ఒసంగేరనియు, యిపుడు ఎ. బి. సి. తరగతుల వ్యత్యాసం తప్ప రాజకీయ ఖయిదీలకు వ్యత్యాసం గమనింపబడలేదనియు తెలియుచున్నది.

అల్లిపురం జెయిలులోను మరికొన్ని జెయిళ్లలోను మర్జిగ దొరకక ఖయిదీలకు సస్పెండు నిలిచిపోయిందికాని ప్రభుత్వంవారి ఉత్తరువు ప్రకారంకాదని తెలియుచున్నది.

మదరాసు కార్మికసంఘమువారి యాజమాన్యమున 29 వ తేదీ 6 గంటలకు నమ్మాళ్వారుపేట (పెరంబూరు బారకాసు) భరతమాత స్కూలులో కట్టెల కనవుగూర్చి బహిరంగసభ జరుగును.

కట్టెలు

మదరాసు బార్కర్సుబ్రిడ్జి కాల్వకెవునకు 15 దవడలలో కట్టెలు వచ్చినవి. తాపేలదారును, ప్రామిసియలు మార్కెటింగు సొసయిటీ వుద్యోగులును, ఆ సరకు టోకు వ్యాపారస్థులకు ముంగు పంపాలా, చిల్లర డిపోలకు పంపాలా యని మధ్యాహ్నం వరకు చర్చించుకొనుచుండిరి. మొన్నను 20 వైలు వాగులలో వచ్చిన సరకులో 5 వాగుల సరకు సీలు ప్రజలకు విడువబడినట్లు తెలియుచున్నది.

శ్రీ కోటంరాజు రామారావుగారు

శ్రీ కోటంరాజు రామారావుగారు (నేడు నలు హెచ్చార్లు, పత్రికా సంపాదకులు) నిన్న సాయంత్రము బెజవాడనుండి మద్రాసుకు విచ్చేసిరి.

"యువజనవాణి" అను పేరున ఆంగ్ల మాసపత్రిక సంపాదకురాలుగా శ్రీమతి డా॥ కృష్ణబాయి నింబుకరుగారు నిన్నను మేజస్ట్రేటువద్ద డిక్లరేషను కోరగ, రూ 500 సెరావలు కోరబడెను. త్వరలో వెల్లడింపబడు పత్రిక ప్రకటించే యేర్పాటులు జరుగుచున్నవి.

'ఎమెరీ అంచనాను మించినవి'

బెంగాల్ మరణాలగూర్చి కుంజ్రూ ప్రకటన

మున్షీగంజ్, జనవరి 27:—

గత 5 మాసాల్లో క్షామంవల్ల బెంగాలులో పది లక్షల మంచే నశించిపోయారని ఎమెరీగారి చిచ్చిన అంచనా తప్పు, అంతకు మించే మరణించారు. అని పండితహృదయనాథ కుంజ్రూగారు ప్రకటిస్తున్నారు.

బ్రిటన్‌లో భారతీయులు

నిర్బంధ సైనికసేవ : పార్లమెంటు సభ్యుల ఆందోళన

లండను, జనవరి 28:—

బ్రిటనులోని భారతీయులను నిర్బంధంగా సైన్యంలో చేర్చే విషయాన్ని చర్చించడానికై స్వతంత్ర కార్మికపక్ష నాయకుడు జేమ్సు మాక్స్టన్‌గారి సారథ్యాన భారత స్వాతంత్ర్యోద్యమ సంబంధ సంఘం వారు బ్రిటనులోని భారతీయసంఘాల సమాఖ్యల వారూ కామన్సుసభవద్ద పార్లమెంటు సభ్యులను ఇవాళ చూశారు. అని రాయిటరు ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు. సైన్యంలో చేరవలసిన దిగవచ్చిన వుత్తర్వులను తిరుగగొట్టిన సుశేషవైద్యాగారి విషయం వారు దృష్టాంతంగా చూపెట్టారు. ఈవిషయాన్ని పార్లమెంటులో ప్రశ్నలు అడగటానికి అవకాశమైతే ఎమెరీవద్దకు రాయబారం నడపటానికి అంగీకరించారు. ఈ సందర్భంలో బహిరంగసభ ఏర్పరచటానికిచాలమంది పార్లమెంటు సభ్యులు మాట్లాడటానికి ఒప్పుకున్నారు.

ఇండియానుగూర్చి వుపన్యాసం

లండను, జనవరి 27:—

సైనికులకు పార్లమెంటరీ డెమాక్రసీని గూర్చి ఎంపైర్ పార్లమెంటు అసోసియేషనువారు ఉపన్యాసాలేర్పరిచారు. రేపు పక్షవారంనాడు పెథిక్ లారెన్సు ఇండియానుగూర్చి భారతకార్యదర్శి ఎమెరీ బ్రిటిషు కామన్వెల్తును గూర్చి మాట్లాడతారు.

ఎమెరీని తొలగించాలి

బర్మింగ్‌హాం సభా తీర్మానం

బర్మింగ్‌హాం, జనవరి 26:—

'భారత కార్యదర్శి వుద్యోగం నుంచి ఎమెరీని తీసెయ్యాలి' అని ఇండియా వారు సందర్భాన స్వాతంత్ర్య దినోత్సవంనాటి సభలో వుపన్యాసకులు వుద్ఘాటించి చెప్పారు. ఈ సభ ఎమెరీ నియోజక వర్గంలోనే జరిగింది.

ఇండియాలో పరిపాలనమునుగూర్చి బ్రిటిషువారు ఘనంగా చెప్పుకోవటానికి వీలులేదని లేబరుపార్టీ బర్మింగ్‌హాం బ్రాంచి కార్యదర్శి కౌన్సిలరు జంసైమన్సుగారు చెప్పారు. "ఎమెరీ పోవాలి" అనే ఉద్యమంలో మేం పాల్గొంటున్నాం. స్వాతంత్ర్యంకోసం ఎల్లా అయితే పోరాడ సంకల్పించారో అల్లాగే ఆర్థిక స్వాతంత్ర్యంకోసంగూడా భారత కార్మికులూ కర్షకులూ ఏకంగా కృషిచేస్తే నే తప్ప ముక్తిలేదని నెయిరున్నామన్నారు.

డా॥ డి. ఆర్. ప్రేమ్‌గారు మాట్లాడుతూ భారతదేశ పరిస్థితికి పార్లమెంటులో ఎమెరీయే ముఖ్యంగా బాధ్యుడన్నారు. జపాను దండయాత్ర వుపద్రవం జనుకపట్టినా, జపానును ఎదుర్కొనటానికి పెద్ద సన్నాహం అవసరం. భారతనాయకులను విడువలచేసి వారితో బ్రిటను రాజీకి రావటం మిత్రదేశాలవారందరికీ లాభిస్తే.

కలకత్తాలో చావులు

కలకత్తా, జనవరి 27:—

కలకత్తా, కలకత్తా పరిసర ఆసుపత్రులలో నిన్న 13 గురు నిరాహారులు రోగులు మరణించిరి. 18 మంది క్రొత్తవారిని చేర్చుకొనిరి. 16 గురిని పంపివేసిరి.

రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా

మదరాసు, జనవరి 24:—

రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా వారిట్లు ప్రకటించుచున్నారు. మధ్య పరగణాలు, బీరారు ప్రభుత్వపు మూడుసెలల ట్రెజరీ బిల్లులు రు. 80 లక్షలకు టెండర్లు 24-1-44 సోమవారంనాడు తెరువబడినవి. మొత్తం రు 1,39,00,000 లకు ఆఫర్లు వచ్చెను.

రు 99-13-9 ల చొప్పున వచ్చిన టెండర్లు పూర్తిగాను, రు 99-13-3 ల చొప్పున వచ్చిన ఆఫర్లలో ఇంచుమించు 43శాతము అంగీకరింపబడెను. ఇంకను తక్కువ టెండర్లు నిరాకరిం

గవర్నమెంటు బాండుల క్రయ విక్రయములు

నాలుగవ గవర్నమెంటు ఆఫ్ యిండియా 3½ 1953-55 అండ్ 1963-65 డిఫెన్సులోను బాండ్లు,

మాచే కొనబడును, అమ్మబడును. వివరములకు ఉత్తర ప్రత్యుత్తరముల ద్వారాగాని, స్వయముగాగాని యీ క్రిందివారిని సంప్రదించవలయును.

Manager, INDUSTRIAL & COMMERCIAL CORPORATION,
Share and Stock Exchangers, Gouri Stalls, Bhavanarayan St.,
BEZWADA.

సప్లయికాకపోవుట దురదృష్టము

రాబిన్‌సన్స్ పేటెంటు బార్లీ

కాని నౌకా వ్యాపార దిగుమతులు జరుగుట కష్టముగా నుండుటచే అధి సప్లయి కాజాలదు.

ఒక శతాబ్దికి పూర్వము నుండి వాడబడుచున్నది

పాత్రలలో మీరు కోరేది

అందము,
త్వరగా వేడెక్కుట,
దీర్ఘకాలం మన్నుగడ,
తేలికదనము,
శుభ్రత.

క్రౌన్ బ్రాండ్

PURE ALUMINIUM THE CROWN

అల్యూమినియం పాత్రలే

యీ అన్ని విషయాలలో మీకు తృప్తినిచ్చును.
అల్యూమినియములో దేనికైన, ప్రతి వస్తువుకు మాకు వ్రాసికొనండు.
అల్యూమినియం పాత్రసామానులు యెప్పుడైనా తిరిగి కొనబడును.

జీవన్‌లాల్ (1929) లిమిటెడ్.,
127, మింటువీధి, మద్రాసు. — హెడ్ఆఫీసు : 101, క్లయివువీధి, కలకత్తా.
బ్రాంచీలు : బొంబాయి, రాజమండ్రి, ఢిల్లీ, ఏడెన్, రంగూన్.
ఫ్యాక్టరీలు : కలకత్తా, బొంబాయి, మద్రాసు, రంగూన్, ఏడెన్.

సిటీలో చిల్లరవర్తకులు: క్రౌన్ అల్యూమినియం స్టోర్స్, 109 మింటువీధి, మద్రాసు, మరియు యితర ఘరానాడీలర్లు.

Cigarette Prices

THESE ARE THE MAXIMUM RETAIL PRICES NOTIFIED BY GOVERNMENT

గవర్నమెంటువారిచే ప్రకటింపబడిన

గరిష్ఠప్రమాణపు చిల్లరధరలు దిగువచూపబడినవి.

		డ.అ.పై			డ.అ.పై
స్టేట్ ఎక్స్‌ప్రెస్ 999	50ణ	2 0 0	డెలవెంటు	10ణ	0 2 0
స్టేట్ ఎక్స్‌ప్రెస్ 555	50ణ	1 14 0	వి. వి. వి.	10ణ	0 1 3
క్రెడిట్ "షిప్"	50ణ	1 10 0	వెస్ట్ స్పెషల్స్		
బిల్స్ గోల్డ్‌ఫ్లేక్	50ణ	1 6 0	నేవీ కట్		
స్టేట్ బ్యాండెడ్	50ణ	1 4 0	గోల్డ్ ఫ్లేక్		
స్టేట్ బ్యాండెడ్ మిక్సిచరు	50ణ	1 2 0	గోల్డెన్		
స్టేట్ బ్యాండెడ్ బిల్స్ నేవీకట్			నెప్చూన్		
అమెరికన్ క్లబ్	20ణ	0 9 0	స్టేట్ కట్		
స్టేట్ బ్యాండెడ్	10ణ	0 4 0	ఆర్చర్ షాప్	10ణ	0 1 0
స్టేట్ బ్యాండెడ్ సిగరెట్లు			బ్యాండ్		
బ్యాండెడ్ సిగరెట్లు			చాంపియన్		
స్టేట్ బ్యాండెడ్ మిక్సిచరు	10ణ	0 3 6	బ్యాటిల్ అక్స్		
బిల్స్ నేవీకట్	10ణ	0 3 0	బకరా		
సిబిస్			పెట్రో		
హంటింగ్ షో	10ణ	0 2 6	రెడ్‌బర్డ్		
హంటర్			రెడ్ లాంప్	10ణ	0 0 9
రకరాల ఫ్లేవర్డ్ కట్			కెప్టెన్		
			టైగర్		
			వాల్		
			గోల్డెన్ లీఫ్		

పై ఖరీదులకన్న హెచ్చుగా చెల్లింపవద్దు.

DO NOT PAY MORE

నోటిఫికేషన్ కొనుండి

సిగరెట్లపై ప్రాయిదుగాగాని, రాష్ట్రీయముగాగాని పన్ను చెల్లింపబడినదో లేదో అక్షరములందు తీర్పు. పన్నుకు సరిపోవునంత మాత్రము పై గరిష్ఠప్రమాణపు ధరలకంటె హెచ్చుగా వసూలు చేయవచ్చును.

ISSUED BY
THE IMPERIAL TOBACCO CO. OF INDIA LTD.
C.P.12

'రాష్ట్రవార్తలు'

(మా విలేఖరుల సౌజన్యంతో)

మంగళగిరి

జనవరి 25: స్థానిక సంచాయితీ బోర్డుకు స్పెషల్ ఆఫీసరుగా నియమింపబడిన నేతి సీతయ్యగారు బాధ్యతలు వహించుకున్నారు.

శ్రీకాకుళం

జనవరి 25: లోగడ ఇచట పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరుగా పనిచేసిన శ్రీ పి. వి. శిఖామణిగారు, పర్కిలో ఇన్‌స్పెక్టరుగా ప్రమోషను అయి వెళ్ళుచు నిన్న బాధ్యతలు వహించుకున్నారు.

అదోని

జనవరి 25: మొన్నరాత్రి స్థానిక హైస్కూలు భవనంలో సుల్తాన్ మొహియుద్దీన్‌గారి అధ్యక్షతను ముస్లిం మహాజన సభ జరిగింది. ఇమామ్ హుస్సేన్‌గారు "సత్యం-సత్ప్రవర్తనల" గురించి మాట్లాడారు.

తిరుత్తని

జనవరి 26: స్థానికబోర్డు హైస్కూల్‌లో జరిగిన ఉన్నత తరగతి విద్యార్థుల సభలో అసిస్టెంటు రిక్రూటింగ్ ఆఫీసరు మేజర్ గ్రీన్‌వుడ్‌గారు యుద్ధవిషయికమగు ఉద్యోగములలో విద్యార్థులకు గల అవకాశములగురించి ఉపన్యసించినారు.

చీరాల

జనవరి 25: ఈ ప్రాంతములనుండి యుద్ధమునకు వెళ్లినవారి కుటుంబముల యోగక్షేమముల విచారించుటకై డిప్యూటీ తహశీల్దార్‌గారు స్థానిక ప్రముఖులతో ఒక కమిటీని ఏర్పాటు చేసినారు.

వీరే, ఈ సబ్ తాలూకాలో ఆహార పదార్థాల ధరల నిర్ణయించుటకు ఒక కమిటీని ఏర్పాటు చేసినారు.

కర్నూలు

జనవరి 25:—బళ్లారి, అనంతపురం, కడప, కర్నూలు జిల్లాల సహకార సంఘముల తరపున ఇచట రిఫ్రెషర్ తరగతుల ప్రారంభోత్సవం జిల్లాజడ్జి ఆర్. శివరామకృష్ణరావుగారు నిన్న వుదయం ప్రారంభించిరి. జిల్లా సహకారసంఘాల డిప్యూటీ రిజిస్ట్రారు ఆర్. బాలకృష్ణయ్యరుగారు సహకార సంఘాభివృద్ధినిగురించి ముచ్చటిస్తూ ప్రస్తుతపు శిక్షణ యీ తరగతుల ఉద్దేశ్యములను వివరించిరి.

రాజాం

జనవరి 25:—స్థానిక కోఆపరేటివ్ స్టోర్సు డైరెక్టరు లందరు రాజీనామా ఇచ్చినందున శ్రీ యస్. వి. సుబ్బారావు కార్యదర్శిగా, శ్రీ బి. కాళిదాసు సహాయ కార్యదర్శిగా కె. వి. నరసింహం, చెర్వూరు రామమూర్తిగార్లు డైరెక్టర్లుగా యెన్నుకోబడిరి.

తిరుపతి

జనవరి 26: స్థానిక పత్రికా విలేఖరులు మొన్న రాత్రి పి. టి. జగన్నాథరావుగారి అధ్యక్షతను సమావేశమై ఆంధ్రపత్రికా సంపాదకులకు స్థాయిసంఘంలో ప్రాతినిధ్యం ఇవ్వవలసిందని అధ్యక్షులు ప్రభుత్వారిని కోరుచూ తీర్మానించినారు. ఆంధ్రులకు ప్రత్యేక రేడియో నిర్మాణం కావాలనీ, దక్షిణాదికంతా పత్రికా రచయితల ఫెడరేషన్ ఏర్పడాలనీ కూడా తీర్మానించారు.

గుంటూరు

జనవరి 25: స్థానిక పాఠశాలలో చదువుచుండిన రెడ్డి విద్యార్థులు 22 వ తేదీ సమావేశమై రెడ్డి విద్యార్థిసంఘమును స్థాపించుకొనిరి. యస్. యం. రెడ్డిగారు అగ్రాసనులుగానూ, పి. హెచ్. రెడ్డిగారు కార్యదర్శిగానూ ఎన్నుకొనబడిరి.

1944 లో జరుగు పరీక్షలకు బరంపురం పట్నాకి మిడిల్ పరీక్షాకేంద్రముల లిస్టు నుంచి తీసివేయబడినవనీ, ప్రైవేటు విద్యార్థులు విజయనగరం మహారాజావారి కళాశాలను కేంద్రమును నిర్ణయించుకోవలసిందనీ ఆంధ్రవిశ్వవిద్యాలయ రిజిస్ట్రారుగారు వ్రాస్తున్నారు.

నెల్లూరు

జనవరి 26: సింహపురి పత్రికాధిపతి పాతూరి సుబ్బరామయ్య వారి కుమారులు గార్లపై సబు డివిజనల్ మేజిస్ట్రేటు ఎదుట పెట్టబడినకేసు ఫిబ్రవరి 2వ తేదికి వాయిదా పడింది. షుమారు 7మాసాలుగా వీరు రిమాండులో వుంటున్నారు.

మద్రాసు గవర్నరు గారు ఈ 31 తే వెంకటగిరికి వస్తారు. ఫిబ్రవరి 1, 2 తేదీలుకూడా ఇక్కడనే వుండునని తెలియుచున్నది.

మొన్నరాత్రి ముస్తుకూరు గ్రామ ప్రాంతాలనున్న రెండు లారీలనెవరో తనుల పెట్టరని వినివిచారణచేయుటకు డిప్యూటీకలెక్టరు డిప్యూటీ సూపరింటెండెంటుగార్లు అచ్చటకు వెళ్లినారు.

"కాలక్షేపాలు"

బందరు: శ్రీకన్యకాపరమేశ్వరీ దేవస్థానంలో గొప్పాత్మకుల వీరేశలింగదాసుగారు (బెజవాడ) పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామివారి జీవితచరిత్ర హరికథారూపమున చెప్పిరి. వీరికి సువర్ణఘంటా కంకణము ఒసగబడెను.

గుంటూరు: కొత్తపేటలోని వీరాంజనేయస్వామివారి ఆలయంలో చిల్లలకుర్రి రామదాసు భాగవతులుగారు 60 రోజులు సంపూర్ణ మహాభారతం హరికథచెప్పిరి. కాలక్షేపం ముగిసిం తరువాత పౌరులు వారిని సన్మానించిరి.

రాయవరం: గౌరీశంకర నాట్యమండలివారు 22 తే రాత్రి "పాండవోద్యోగ-విజయములు" నాటకమును ప్రదర్శించిరి.

కేలంగి: శ్రీ కృష్ణాపుస్తక భాండాగార వార్షికోత్సవం జనవరి 23 వ తేదీ అయ్యంకి వెంకట రమణయ్యగారి అధ్యక్షతక్రింద జరిగింది. ఆ రాత్రి దీక్షితదాసుగారు హరికథ చెప్పారు.

శ్రీరంగపట్నం: రాజమహేంద్రవరం తాలూకా, శ్రీరంగపట్నం, రాఘవపురం, గోకవరం, కోరుకొండ గ్రామాలలో శ్రీ జోన్నలగడ్డ సత్యనారాయణ మూర్తిగారు విహాకాముష్మికములనుగురించి, మతం, సారస్వతం, కళలనురించి ఉపన్యాసాలు చేసినారు.

సింగిరేణి కాలనీ: త్యాగరాజ మహోత్సవాలు యథాపూర్వంగా జరిగినవి. వివిధ ప్రాంతములనుండి పండితులు వచ్చి ఉత్సవములలో పాల్గొన్నారు. నిడుముక్కల పద్మకుమారి పాటకచ్చేరి జరిగింది. పలువురు గాయకులు, విద్వాంసులు కచ్చేరీలు జరిపారు.

మేమూరు: 22 వ తేదీ ఉదయం గన్నవరం తాలూకా, మేమూరు గ్రామంలో పురజనులు శ్రీ త్యాగరాజస్వామి ఉత్సవములు జయప్రదముగా జరిపిరి. కృష్ణా, గుంటూరు మండల పండితులు పాల్గొనినారు. శ్రీ క్రోవి సత్యనారాయణగారు, శ్రీ దంగుమూరి శివరామశాస్త్రిగారు, కూచిపూడి వెంకటేశ్వర్లుగారు, పువ్వుల వరకోటిగారు, యనమండ్ర నాగేశ్వరరావుగారు, ముట్నూరి యజ్ఞనారాయణ శర్మగారు, అట్లూరి వెంకటేశ్వరరావు బాబుగారు, కుమారస్వామిగార్లు. శ్రీ జంధ్యాల గౌరీనాథశాస్త్రిగారు విచ్చేసి సభ జయప్రదముగా కొనసాగించిరి. శ్రీ డాక్టరు గూడా బాలంభొట్లుగారును, నూతన శిష్టరు పట్రముల సన్మానములచే సత్కరించిరి.

సన్మానసభలు

ఆదవాని: శివభారతకర్త ఘడియారం వెంకటశేషశాస్త్రిగారిని సన్మానించుటకు స్థానిక విద్యాసదనమువారు 23 వ తేదీ సభ నేర్పాటుచేసినారు. వసం శంకరశర్మగారు అధ్యక్షత వహించారు. ఆ సాయంత్రం పురపాలక సంఘాధ్యక్షులు కృష్ణయ్యశెట్టిగారి అధ్యక్షతను సభ జరిగింది. శేషశాస్త్రిగారిని ప్రశంసించుచూ పలువురు ఉపన్యసించిరి.

జిల్లా ఇన్‌కంటాక్సు ఆఫీసరుగారి అధ్యక్షతను 14 న జరిగిన ఆదవాని పౌరులసభలో సుప్రసిద్ధ తిప్పాభోట్యులవారికి "బ్రహ్మాండ ప్రకాశక" అను బిరుదము ప్రదానంచేయబడినది.

పిఠాపురం: స్థానిక పంచాయితీబోర్డుకు అధ్యక్షులుగా వుండి ప్రస్తుతం జిల్లా సేవలో వార్ ఫ్రంట్ అర్జన్సైజుగా నియమింపబడిన దామెర వెంకటసూర్యనారాయణగారికి పిఠాపురం లోసంగుటకు హైస్కూల్ భవనంలో అల్పాహారవిందు జరుగబడెను. ప్రధానోపాధ్యాయులు చిల్లంగి భీమసేనరావుగారధ్యక్షత వహించిరి.

సమావేశాలు

గుంటూరు జిల్లా రైతుసేవకుల సమావేశం

నిడుబ్రోలు రామానీడు విద్యాలయంలో ఫిబ్రవరి 5 వ తేదీన జరుగునందని, గుంటూరు జిల్లా రైతుసంఘం ఏజెంటు జనిగెళ్ల సత్యనారాయణగారు వ్రాస్తున్నారు.

ఆంధ్రా ఆర్. డి. పి. తృతీయ వార్షికోత్సవం

ఫిబ్రవరి 12, 13 తేదీలలో ఆంధ్రరాష్ట్ర రాడికల్ డెమొక్రాటిక్ పార్టీ సమావేశం గుంటూరులో ఎ. డి. వాడ్గోలికర్ అధ్యక్షతను జరుగునందని ఆర్గనైజింగు సబుకమిటీ కార్యదర్శిగారు వ్రాస్తున్నారు.

అఖిలభారత రైతుమహాసభ ఆహ్వానసంఘం

ఫిబ్రవరి 5 వ తేది ఉదయం 9 గంటలకు బెజవాడలో ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ ఆఫీసులో 8 వ అఖిలభారత రైతుమహాసభ ఆహ్వాన సంఘ సభ్యుల మీటింగు జరుగునని కన్వీనరు నండూరి ప్రసాదరావుగారు వ్రాయుచున్నారు.



మంచిరకము పాదరక్షలను తిరిగి అట్టులుచేయించవలెను. అవిధంగానే మంచి టైరులను తిరిగి ట్రెడింగుచేయించవలెను. అందులో, యుద్ధకృషి వల్ల రబ్బరు దుర్వ్యవసరమైనందున క్రొత్తటైర్లు లభించవు కనుక, యిప్పుడున్న టైర్లను ట్రెడింగ్ చేయించుకొనుట అత్యవసరము.

టైరును బలముగా నెట్టుతగలకుండ రేసింగ్ కార్లలు యింకను కట్టబడియున్నట్లయితే రీట్రెడింగ్ మెల్లప్పుడు సాధ్యమగును. త్వరముగా వాడుకొన్నయెడల టైర్లజీవితకాలం పనిచేయును.

మీ స్వంత పాదములకుగాని, పాదరక్షలకు గాని మీరెంత జాగ్రత్త తీసికొందురో, అంతజాగ్రత టైరులపుగాను తీసికొనవలెను.

టైరును మార్చుటకు అవకాశముగాని-పర్మిటుగాని వున్నట్లయితే, మేలురకము టైర్లు దొరకాలము పరిచేయునన్న సంగతి జ్ఞాపకముంచుకొనుడు.

THE MARK OF SERVICE

INDIA TYRES

Good tyres — worthy of good care

INDIA TYRE & RUBBER COMPANY (INDIA) LTD

IT20

అతి లాభ పరునితో పోరాడుటకు మంచి మార్గం!

అవి లేకున్న గడిచేవస్తువులను యుద్ధకాలంలో కొనడం తప్పు. అంతులేని ధరలతో కొనే ప్రతి సారీ అతి లాభపరునికి లాభిస్తున్నది. మీరు నష్టపడుతున్నారు. నేడే డబ్బు నిల్వచేయండి: అవసరమయిన వాటికే ఖర్చు పెట్టండి. విజయం, ధరలను మామూలు స్థితికి తెచ్చేవరకూ విలాస వస్తువులను కొనడం మానండి.

పాత్రగాన్యవహరింపు మీరు కూడ బెట్టిన డబ్బుకు విలువ రగ్గని వాటిపైన వెచ్చించండి. ఒక కోఆపరేటివ్ సొసైటీలో చేయండి. ఒక ఇన్సూరెన్సు పాలసీ తీసుకొనండి: బ్యాంకులోగాని పోస్టాఫీసు సేవింగ్స్ బ్యాంకులోగాని సేవింగ్స్ అకౌంటు ప్రారంభించండి. అన్నిటికన్న ఉత్తమం ప్రభుత్వ బుజాల మీదగాని, సేవింగ్స్ సర్టిఫికేట్ల మీదగాని వెచ్చించండి.

రోజుకొక్క అర్ధరూపాయి కూడ బెట్టుడు:
మీ డబ్బును అతి లాభపరులకు ఇవ్వకానికి బదులు ఒక హుండీ పెట్టెలో చేయండి. రోజుకొక 8 ఆణాలు. మీరు వీలయితే ఇంకా ఎక్కువ నిల్వచేయడానికి సంకల్పించండి. తర్వాత, మీరు కూడబెట్టిన రొక్కాన్ని క్రమం తప్పకుండా, భద్రంగా వడ్డించే దేనియందయినా—ఇక్కడ పేర్కొన్నవాటిలో—పెట్టుడి.

భద్రంగా నిల్వచేయండి మీరు కూడ బెట్టిన డబ్బును దాచుకోవడంలో జాగ్రత్తగా ఉండండి. బంగారు. వెండి. నగలు. భూములు. కట్టడాలు. సామానులమీద డబ్బు వినియోగించడం మంచిది కాదు: ఎందుకంటే, వాటికి నేడున్న హెచ్చు ధరలుఒకనాడు పడిపోయి తీరుతవి. బహుశా ఒక్కసారిగా పడిపోవచ్చు.

భవిష్యత్తుకోసం నిల్వచేయండి

దేశీయ యుద్ధ దళము వారి దేశీయ విజ్ఞప్తి

PU-297.

బహిష్టు దుందువల్ల నిలిచిపోటువా "పవిత్రవర్తి" బస్కెటనిమలో చక్కపరిచి. బుతుస్రావమును యథాప్రకారం చక్కపరచును. ఖరీదు రు 2/8 పోస్టేజి అ.12. "గర్భనిరోధి" "పర్సతి" వ్యాధులనుకడ రు 3 పోస్టేజీకలం రు 1-8 పోస్టేజి అ.12.
Kaviraj R. CHAKRAVORTY. (A. P. M.)
24, Debendra Ghose Road, Calcutta.

కార్బోరిన్ దగ్గులు, అమోఘనివారిణి

హోమోగనోకెమికల్ అనిమ సెగలకు (మందుల స్టోర్సులలో)

ప్రేక్షకులు జేగీయమానంగా పొగడుతున్నారు.
ఆంధ్రదేశములో క్రిక్కిరిసిన జనసమూహము చూచి ఆనందించుచున్నారు.

"హిస్ మాస్టర్స్ వాయిస్"
క్రొత్త రికార్డులు

పి. సూరిబాబు & బి. రాజరత్నం
బ్రహ్మరథము-2 భాగములు
(కవితాకళానిధి శ్రీదిరిశేపల్లి లక్ష్మీకాంతకవి)
N. 18737.
"హెచ్. ఎం. వి" గ్రామఫోన్ వ్యాపారు లందరియొద్ద దొరకును.

దీర్ఘకాలము ఉపయోగింపగగిన
"హెచ్. ఎం. వి." హైఫిడెలిటి సూదులు.
ఒక సూదిచేత పెక్కు రికార్డులను పాడింపనగును.
10 సూదులు గం పాకెట్ 1-కి వెం మా. 2/4/-
HIS MASTERS VOICE

పోడిమితో సరియైన
బిడ్డల
ఆహారము

Sunshine
గ్లాక్సోలో పాలుగాని, పత్యేకగాని కలప నక్కరలేదు. నీటి నీళ్లలో కలిపిన చాలును. అందుచేత యిది మీరు కొనగలిగినట్టి, పోడిమియైన బిడ్డల ఆహారము.
వర్తకులందరివద్ద దొరకును.
గ్లాక్సో
GS

రాయల్ ఇండియన్ నేవీ
ఈసర్వీసులో దిగువ తెలిపిన ఉద్యోగములు ఖాళీగానున్నవి:

		ప్రారంభవేతనం.	విద్యార్హత.	వయస్సు.
కమ్యూనికేషన్ బ్రాంచి	రు.	60	6-వ ఫారం	17½ నుంచి 24 వరకు
లైటను ...	రు.	60	,,	17½ నుంచి 26 వరకు
సీమెన్ ...	రు.	40	4-వ ఫారం	17½ నుంచి 24 వరకు
స్టోకర్లు ...	రు.	40	,,	,,

అలవెన్సులు:—భోజనము, దుస్తులు, ఉచిత వైద్యాలు ఉచితము.
పూర్వానుభవం అక్కర లేదు.
యితర వివరాలకు వ్రాయుకొనుడు:
అసిస్టెంటు రెక్రూటింగు ఆఫీసరు,
బెంగుళూరు, కోయంబత్తూరు, తిన్నవెల్లి, వెల్లూరు,
బళ్లారి, కన్నూరు, తిరుపతి, పిఠాపురం,
బెజవాడ, కడప, పుగూర,

అనంతపురం జిల్లా

ఔషధనివారణ సంఘము

జిల్లా ఎకనామిక్ బోర్డు ఏర్పరుచు తీర్మానము

అనంతపురం, జనవరి 24:

జిల్లా ఔషధనివారణసంఘ సమావేశము గత ఆదివారం రావ్ సాహెబ్ శ్రీనివాసులు గారి అధ్యక్షతన శ్రీ టి. వెంగల్రాయ శెట్టిగారి బంగళాలో సమావేశమై ఈ క్రింది ముఖ్య తీర్మానములు గావించిరి.

(1) ప్రభుత్వము వారు ఏర్పరచిన దత్తమండలాల ఎకనామిక్ గెవలప్‌మెంటు బోర్డు కార్యాలయము మదరాసులో నుండుటవల్ల స్థానిక పరిస్థితులతో సంబంధమూ, పరిజ్ఞానమూ కష్టపడవలసియున్నది. ఇతర ప్రభుత్వశాఖలతో ప్రత్యక్ష పరిచయముకూడా లేకపోవుచున్నది. కావున కార్యాలయమును రాయలసీమలోని ఏ కేంద్రానికైనా మార్చవలెను.

(2) జిల్లా ఎకనామిక్ బోర్డుల నేర్పరచుటకు, జిల్లాలోని ఆర్థికపరిస్థితి చక్కచేయుటకునూ, శాశ్వత ఔషధనివారణోపాయములుగా నున్న పనులను గూర్చి రిపోర్టు తయారు చేయుటకును తీర్మానించి ఒక ఉపసంఘమును నియమించినారు.

(3) మరల ఔషధపరిస్థితి కనిపించుటచే అధిక ఆహారోత్పత్తికి ఉపయోగపడునట్లు, కనువుపనులతో జతపరచి పెన్నారు కుడి ద్వితీ స్రాజెక్టు ప్రారంభించవలెనని ప్రభుత్వమును కోరుచు తీర్మానించిరి.

గుంతకల్లులో మస్తాన్‌వల్లి ఉరుసు జరిగిన సందర్భమును పురస్కరించుకొని సేవలల్ వార్ ఫ్రంటు ఆర్డనైజరు శ్రీ యస్ యస్. మూర్తిగారు అధిక ఆహారోత్పత్తి వగైరాలనుగురించి 22, 23 తేదీలయందు ప్రజలకు బోధించిరి. అనేకులు అధికారులు, అనధికారులు ఉపన్యాసములందు పాల్గొనిరి

బెజవాడ అవసరాలు

పోస్టుమాస్టర్ జనరల్ వద్దకు పౌరుల రాయబారం

బెజవాడ, జనవరి 27:

బెజవాడ నీటి వెల్ ఫేర్ ఎసోసియేషను వారి ఆధిపత్యమున రిటైర్డు జిల్లాకలెక్టరు రావుబహదూరు లక్కరాజు లక్కరాజు పంతులుగారి నాయకత్వమున బట్టల వర్తక సంఘాధ్యక్షుడు పునిపాటి వెంకట సుబ్బారావుగారు బార్ ఎసోసియేషను సెక్రటరీ టి. బి. కుటుంబరావుగారు కొంకిమళ్ల నాగభూషణంగారు, సి. రంగారావుగార్లు మద్రాసురాష్ట్ర పోస్టుమాస్టరు జనరల్ ఖాన్ బహదూర్, యస్. రహిమాన్ సాహెబుగారికి రాయబారమువెళ్లి గవర్నరుపేట, సత్యనారాయణపురము, పోస్టాఫీసులలో డెలివరీ ఏర్పాటుచేయవలెననియు అన్నట 6-30 వరకు వుత్తరములు తీయ ఏర్పాటుచేయవలెననియు, కొత్తపేట, విద్యాధరపురం, లచ్చపేట, గోవిందరాజులుపేట, దుర్గా అగ్రహారం, సివిల్ కోర్టులవద్ద పెద్ద బజారులో బ్రాంచి పోస్టాఫీసుల నేర్పాటుచేయవలెననియు గవర్నరుపేట వైపుకి ప్రత్యేక టెలిగ్రాము ఆఫీసు పెట్టవలెననియు, గవర్నరుపేట పూర్ణానందంపేట సత్యనారాయణపురంలలో పబ్లిక్ కాల్సు టెలిఫోను ఏర్పాటుచేయించమని కోరిరి. పోస్టుమాస్టరు జనరల్ గారు అన్నియు విని మార్చినుండి డెలివరీ ఆఫీసులు పెట్టెదమనియు తర్వాత మిగతా విషయములు ఆలోచించెదమనియు త్వరలో బ్రాంచి ఆఫీసులు పెట్టుటకు ఆలోచించెదమనియు చెప్పిరి.

సస్యాభివృద్ధి

ధర్మవరం తాలూకాలో చెరువుల మరమ్మతు

ధర్మవరం, జనవరి 24:

సస్యాభివృద్ధి కార్యక్రమముక్రింద ప్రభుత్వమువారి తాలూకాలోనే 3 చెఱువుల యభివృద్ధికై ప్రయత్నించుచున్నారు. మోటార్ చింతలపల్లె దగ్గర చెఱువుకట్టుపని ప్రారంభమైనది. నిడుగల్లు, గంతిమరిగ్రామముల చెఱువుల పునర్నిర్మాణ విషయము ప్రస్తావనలో నున్నది. వీనిలో గంతిమరి గ్రామముదగ్గఱ చెఱువును పునర్నిర్మించుచో తమ చెఱువునకు వచ్చు నీరు తక్కువ పడునని గొట్లూరు గ్రామస్థులు అభ్యంతరము నధికారులకు తెలియజేసినారు. గంతిమరివారు తమ చెరువునకు 3 మైళ్ల దూరము నుండి మాత్రమే నూగొండపంక నీరు వచ్చుచున్నదనియు, గొట్లూరి చెఱువునకు పోవు పంక నీటి కెట్టి యభ్యంతరము కల్గదనియు చెప్పుచున్నారు. (స్వ. వి.)

గుంటూరుజిల్లా ప్రథమమహిళాసభ

తెనాలితాలూకా కంకెర్ల పాలెంలో ఫిబ్రవరి 9, 10 తేదీలలో జరుగనుకుందనీ, ఆ సందర్భంలో ఆరోగ్య శాఖవారి మ్యాజిక్ లాంతరుప్రదర్శనం, శిశుప్రదర్శనం, సోషియల్ మ్యూజియం పోస్టర్ల ప్రదర్శనం, టాన్యా బుర్రకథాగానైరా జరుగుతాయనీ, ప్రజలంతా విరాళాలిచ్చి సభను జయప్రదం గావించాలనీ ప్రార్థిస్తూ అధ్యక్షురాలు శాఖమూరి కోటమ్మగారు, కార్యదర్శిని టి. సావిత్రి గారు వ్రాస్తున్నారు.

కాశీనాథ్

సుప్రసిద్ధ నర్తకుడగుచు భరతఖండమునకు కాశీనాథ్ కృతిని న్యూ ఇమేజిన్సువారు చిత్రంగా తీశారు. దీనికి డైరక్టరు నితిన్ బోసు. సంగీత జమున్లిక్ సంగీతం. అషిక్ బరన్, భారతి దేవి సునందాదేవి ముఖ్యనటులు. కాశీ అనే దేవదాసుడు తండ్రిచావుబిడ్డను. జమీందారీకుటుంబపు అంధదొరతనం, వారి పిల్లనే పెట్టబట్టినదం-భాగ్యం అబ్బివాగూడా నిన్న నాటి స్నేహితురాలు బింబభాషిణి కష్టాల్లో ఆదుకోవటం, అందువల్ల కుటుంబకలహాలు, చివరకు శుభాంతం. ఇదీ ఇతివృత్తం. శరచ్చంద్రుని రచనకు తీసువచ్చేరచనలు ఏవీ? సుగజమున్లిక్ పాటలమట్లను హత్తించనివారుగా వుండరు. డైరక్టరు ప్రసంగంలో నితిన్ బోసు గడించిన స్థానం జన్మత్వసిద్ధమే. చిత్రంలో కమ్మనిపాటలు, హృదయానికి హత్తుకు పోయే దృశ్యాలు, చక్కనిటెక్నిక్ లేకపోలేదు.

అయితే అక్కడక్కడ కొన్ని కొన్ని ప్రధాన ఘట్టాల్లోనే కృత్రిమవాతావరణం చిత్రంలో గోచరించింది. చిన్నికాశికి తండ్రి వప్పజెప్పిన రామాయణమునే ఆస్తినిగాని, ఇన్నినసంపదేశాన్నిగాని తరువాతి జీవితంలో అంతగా వినియోగించినట్లు కనుపించదు. శరచ్చంద్రుని కృతిని కష్టగా తియ్యడానికి నేనెప్పుడట్లు ఎవరూ ఆక్షేపించరు. కాని ప్రతి హిందీచిత్రంలో వచ్చే జమీందారూ ఖేదవాదూ అనే రెండు హంశాలు తీసుకుని పాడించేపాట గాకుండా నిత్యజీవితంలోని ఇతరమైన అనేకసమస్యలను ఇతివృత్తాలుగా తీసుకుని, న్యూథియేటర్సువారుగాని, నితిన్ బోసుగారుగాని రసవత్తరమైనచిత్రాలు తియ్యలేరా అని నాబోటి జిజ్ఞాసులబాధ.

ఈ వారపు చిత్రాలు

జెమిని స్టుడియోస్—"నమస్తే"
సాగర్—"నమ్మ"
స్టార్—"కాశీనాథ్"
సెలెక్టు—"మేరాగావ్"
పారగన్—"ఘర్ సంసార్"
ప్రభాత్—"దివాన్ బహదూర్"
బ్రాడ్వే—"అరుంధతి"
క్రౌన్, నేస్—"హరిశ్చంద్ర"
సరస్వతి—"నా పెళ్లాం"
సినిమా సెంట్రల్—"కన్నగి"
గెయిటీ—"హరిశ్చంద్ర" (ప్రగతీ)
రాక్సీ—The King Steps Out
న్యూగ్లోబ్-Something to Shout About
న్యూఎల్ఫిన్‌స్టన్—Myson Alone
మినర్వా—Blood & Sard
కాసినో-Meanestman in the World
వెస్టు ఎండ్—Casablanca

పూనాలో ఆంధ్రులు

తి 9-1-44 న ఇనటి ఆంధ్రుల భోజనవసతి గృహమునకు కార్యదర్శియైన శ్రీ చిలమకూర్తి రామమూర్తి నాయుడుగారు ఉద్యోగరీత్యా పరదేశానికి వెడలుచున్న సమయంలో వారు కార్యదర్శిగా ఉండి చేసిన అపార సేవకు ధన్యవాద పూర్వకంగా పూనా ఆంధ్రులంతా ఘనమైన వీడ్కోలు యిచ్చారు. మధ్యాహ్నం విందు జరిగింది. సాయంత్రము శ్రీ చంద్రయాళి అప్పారావుగారి అధ్యక్షతను సభ జరిగింది. శ్రీ రామమూర్తిగారు పూనాకువచ్చిన ఆంధ్రులకు కలిగించిన, సౌకర్యములనురించి వివరించుచూ ఉపన్యాసములు జరిగినవి.

మదరాసు ధరలు

మదరాసు, జనవరి 28:—

వేరుసెనగ: (531 పౌ॥ పా॥ 1 కి ఎప్పు కోప్రా నిష్టంగులు) గ్రాత్తరకం పెషిదపప్పు రు. డిటో ఆపీసులకరం 69-14-0 మరు 71-0 0 వేరుసెనగ మూనె (ఇంగ్లీషు కాండి 500 పౌనుగలది) 1 కి చెక్కుకరకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ సేల్‌బాక్సులోనహా 168-0-0 రు పెంగాయమూనె 38 పౌనుగల డబ్బా 1 కి 19-0-9: కొబ్బరినూనెలు (సిలోను రకం) 1100 కి 130-0-0. 150-0-0: కొండో రకం కొరవాచేరి 95-0-0. 105-0-0: ఆముదము (బిల్ డిలివరి) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనుగలది 1 వ రకం 210-0-0.

చక్కెర: కాస్పుళ 48-8-9. 49-8-3. బంగారు, చెంగి: నవరకం 1-కి (బోరు ధర) రు.49-5-0: నవరకం 1 కి (పల్లరకర) 49-6-0: పెద్దా బంగారు తులం 71-6-6: గోధుమపూపాకు॥ 1 కి 71-0-0: నీరుచెంగి తులము 100 కి (రెడి) 121-0-0: తులంచెంగి 1 కి 1-4-0.

స్వదేశీ మిల్లుసూలు: జపాను పట్టువస్త్ర కనకరకం సూలు (5 పౌనుల కట్ట) 64/2 నిప్పాన్ చిల్లరకరం రు. 38-8-0: దుధర మిల్లు సూలు 20" నెం. (10 పౌనుల కట్ట) బాడితెరంగు 16-8-0: 40 నెం. (5 పౌ॥ కట్ట) బాడితెరంగు 12-4-0: 60 నెం. (5 పౌనులు) బాడితెరంగు స్టాకులేదు 80 నెం. (5 పౌనులు) 32-4-6.

(రోడుంబత్తూరు మిల్లుసూలు) మదరాసు రకము 20 కంటోనియా (10 పౌ॥ కట్ట) 15-12-0: 20½ కంటోనియా (10 పౌ॥ కట్ట) 15-14-0: 40 నెం పాడుదేరు (10 పౌ॥) 24-0-0: 40 నెం కొనిక్ (10 పౌనులు) స్టాకులేదు: 60 నెం పచుపీడ (5 పౌనులు) 24-6-0: 60 నెం యస్. కొనాలి (1వ రకం) 23-2-0: 80 నెం పచుపీడ (5 పౌనులు) 33-8-0: 80 నెం 32-4-0: 100 నెం పచుపీడ 43-0-0: డిటో యితర రకాలు 38-0-0: 28 నెం (10 పౌ) స్టాకులేదు; 30 నెం (10 పౌ) 32 నెం (10 పౌ)

డిటి న్యూలు

జొన్న శేషారెడ్డిగారి పెరోలుకాలము మరొకపక్షం పొడిగింపబడినదని చెల్లూరు విలేఖరి వ్రాస్తున్నాడు.

తంజావూరు జైలులో డిటిన్యూగా యుండి పెరోలుపై విడుదలైన పులివెందుల తాలూకా వాస్తవ్యులు శ్రీ సి. బాలిరెడ్డిగారి పెరోలు 20 రోజులకు పొడిగింపబడినది.

టీ రోజ్
వాడుక కనువైన
స్నానపు సబ్బు

స్నానానికి సమయమైనప్పుడు చిన్నపిల్లలు, నవ్వుతూ పిల్లికూనలాగా ఆడుతుంటారు. కాని "టీరోజ్" సబ్బు చేతులో నుంచి జారిపోదు. తెలివిగాచేయబడినదాని ఆకారం తల్లిచేతిలో సరిగ్గా అమరును. దానిపై వైపు, వుబ్బెత్తుభాగము రుద్దుటకు అనుకూలంగా నుండును.

"టీరోజ్" సబ్బు బిడ్డల మృదువైన చర్మానికి ప్రశస్తమైనది. అది రుద్దిన కొలదీ నురుగువచ్చి, మురికినిపూర్తిగా పోగొట్టును. నేడే ఒక బిళ్ళ తెచ్చుకొనుడు.

అన్నిచోట్ల అమ్మబడును.

Bombay Soap Factory
ESTD. 1904.
Office & Showroom:—
105, Abdul Rehman St., BOMBAY.

ఉచితము



మా మినర్వాగోల్డు గురించి అందరికి తెలియజేయుటకుగాను 6 తుల న్యూగోల్డు, ఒక జత చెవిపోగులు, ఒకజత గాజులు, 2 ఉంగరములు మొదలయిన పెట్టుగల శాంపిల్సు, యీ తగ్గింపుసౌకర్యం తీసివేయకముందే తీసికొనువారికి యివ్వదలచినాము. ఇది బంగారు గీటురాతిమీద అసలుబంగారంవలె నుండి, దానితో కలుపుటకు వీలుగా నుండును. సచిత్రమైన క్యాటలాగు, పూర్తి వివరములు ఉచితము. 3 (2-56)

NEW GOLD SUPPLY CO,
P. B. 39, Amritsar.

ఆధిక్యత
చూపులకు అందమూ, ధారణ యోగ్యత, మన్నిక, గట్టితనమూ
సౌందర్యమును పెంపొందించుటలో సాటిలేని
అరవింద
పట్టింగులు
బ్లౌజులూ
మంచి వస్త్రములు కొనగలందులకు ఈ మార్కు గమనించండి
AV. 4

నీవుగూడ ఆ కృశ్చన్ తత్వం పొందవచ్చును!

కృశ్చెన్‌బాబుమాదిరి యెంతమంది పుంజూరోమీకు తెలుసు, అనగా యెప్పుడు ఆరోగ్యంగాను, సంతోషముఖంగానూ వుండేవాళ్లు. వారిలో ఆ 'కృశ్చెన్‌తత్వం' వున్నది. మీరుకూడ ఆమాదిరి వుండవచ్చును. రహస్యమేమంటే, మీ శరీరపు సక్రమంగా పనిచేసేటట్లు వుంచడం. లివరు, మూత్రపిండములు సక్రమస్థితిలోపెట్టడము. ఎట్లా? కృశ్చెన్ 'నిత్యమోతాదు' తీసుకొనడంమూలాన. రోజుకు పైసాఖర్చుతో ఆరోగ్యము స్వల్పమైన యీ నిత్యచికిత్స నేటినుండే ప్రారంభించుము. మీ ఉదయకాలపు టీలోగాని, చేతి నీళ్లలోగాని, ప్రతిరోజు కృశ్చెన్ తీసికొని త్రాగండి. మీశరీరంలో విషపదార్థములు వెడలిపోయి, ఆరోగ్యం, చురుకుదనం కలిగి ఒక వారంలోనే మీకు మార్పు కనపడుతుంది. ఆ 'కృశ్చెన్‌తత్వం' మీ ప్రవర్తనంలో ప్రవహిస్తూ వుంటుంది. కృశ్చెన్ కెమిస్టు లందరివద్దను, స్టోరులలోను, షాపులలోను దొరుకుతుంది.

KRUSCHEN
కృశ్చెన్ "అది చేసేది ఆ స్వల్పదిన" మోతాదే.

మీరు సినిమాచిత్రాలను చూచారు. ఇంకా యెన్నో చూస్తారు. అయితే మీరు
నమస్తే (హిందీ)
చూస్తే దాన్ని యెల్లకాలం జ్ఞాపకం వుంచుకుంటారు.
ఫోన్ 2394. వెల్లింగ్టనులో మౌంట్ రోడ్.
(పేరొందిన హాలు) ప్రీలిస్టులు. కాంప్లిమెంటరీలు పూర్తిగా నిలిపివేయబడినవి.

దిల్ సుఖ్ ఎం. పంచోలి
రెండు ప్రశస్తమైన చిత్రములు.
"పూంజి"
రాగిణి - మనోరమ - దేవి అఖ్తార్ నటించినది.
పంచోలి - ఆర్టు - పిక్చర్
షెరిన్-ఫర్హాద్
రాగిణి - జయంత్ నటించినది.
వివరములకు:
ఫేమస్ పిక్చర్సు, బెంగుళూరు సిటి.

అగ్ని, మోటారుకారు
భీమాకు
యునైటెడ్ ఇండియా
ఫైర్ అండ్ జనరల్ ఇన్సూరెన్సు కం॥ లి॥
యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగు, ఎస్ప్లనేడ్, మద్రాసు.
టెలిఫోన్: 4241
Grams: "UNIGEN"
పోస్టుబాక్సు: 1207.

రక్తదుష్టి వికారదివేధ్యవటుల్ బూరాణ బ్రోకసిందూరము
సమస్త సుఖవ్యాధులకు రాజౌషధము.
స్త్రీల ఋతుశూలలు, కుసుమరోగములను మాన్పును.
ఆంధ్ర దేశమంతటా మా బ్రాంచీలు కలవు.
శాస్త్రీయమైన 202 ఆయుర్వేదౌషధములు విక్రయమునకు దొరకును.
శ్రీ భుజంగరాజ వైద్యశాల,
తాడేపల్లి, తూర్పుగోదావరి

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7 Thambu Chetty Street, G.T. Madras.